

## మున్నేరుకు పెరుగుతున్న నీటి ప్రవాహం

**ఖమ్మంలో ట్రాఫిక్ మళ్లింపు**

16వ పేజీలో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

గురువారం 03, జులై 2025 | 16 పేజీలు

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాకే..

# ఎన్నికలు నిర్వహించాలి

**కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలు గమనిస్తున్నారు : ఎమ్మెల్సీ కవిత**





**ఖమ్మం బ్యూరో,(ప్రభాతవార్త)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినంకనే ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఇటీవల మరణించిన వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ కుటుంబ సభ్యులను ఆమె బుధవారం పరామర్శించారు. అనంతరం ఖమ్మంలోనీ మదన్ లాల్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతనే ఎన్నికలను నిర్వహించాలని, అసెంబ్లీ ఆమోదించిన బిల్లును ఢిల్లీకి పంపించి కాంగ్రెస్

2వ పేజీలో...

కవిత పర్యటనలో బిఆర్ఎస్

## నేతల డుమ్మా

**కనిపించని గులాబీ జోష్..**

**ముఖం చాటేసిన నేతలు**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత జిల్లా పర్యటనలో కీలకమైన బిఆర్ఎస్ నేతలు కనిపించలేదు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం పాలేరు నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండలం

జూన్‌లో 109 శాతం

## బొగ్గు ఉత్పత్తి

**ఏరియాజీఎం శాలెంరాజు**

రుద్రంపూర్, జూలై 2 – ప్రభాతవార్త: కొత్తగూడెం ఏరియా 2025-2026 ఆర్థిక

2లో

## మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి**

**ఖమ్మం, జూలై 02, ప్రభాతవార్త**

నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి బుధవారం రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల



2లో..

## వర్షాలతో ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**కలెక్టర్ జితేష్ వి పాటిల్**

కొత్తగూడెం, జూలై 2 – ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంది. రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు.



16వ పేజీలో...

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినంకే ఎన్నికలు నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

ప్రభుత్వం చేతులు దులుపుకుందనీ మండిపడ్డారు. బీసీ బిల్లులను ఆమోదించడానికి ఒత్తిడి చేసేందుకు ఈ నెల 17న రైలు రోకో నిర్వహిస్తున్నామన్నారు. ఖమ్మం మీదుగా ఢిల్లీకి వెళ్లే రైలు ఒక్కటి కూడా కదలకూడదనీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అప్పుడే కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. రాష్ట్రల నుంచి వచ్చే బిల్లులను 3 నెలల లోపు పరిష్కరించాలని, ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందనీ,సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ బిజెపి ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. ఆ దిశగా బిజెపి నూతన రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు చొరవ తీసుకోవాలనీ కోరారు. రైతు భరోసా నిధులు పంపిణీ చేసి ఎన్నికలకు వెళ్దామని ప్రభుత్వం అనుకుంటున్నా రైతులు ఎవరు సంతోషంగా లేరన్నారు. స్థానిక ఎన్నికల కోసమే కంటి తుడుపుగా రైతు భరోసా నిధులు వేశారని రైతులు అంటున్నట్లు ఆమె పేర్కొన్నారు. వడ్ల కొనుగోలులో రైస్ మిల్లర్లు రైతులను వేధిస్తే జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా రైతులను పలకరించిన పాపాన పోలేదనీ విమర్శించారు. సన్న వడ్లకు బోనస్ ను కాంగ్రెస్ ప్రభుత్వం బోగస్ చేసిందనీ, ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చాల్సిందేనని స్పష్టం చేశారు. పెన్షన్లను రూ.4 వేలు, మహిళలకు ప్రతి నెల ఇస్తామన్న రూ. 2500 హామీలని నెరవేర్చాల్సిందేనని అన్నారు. హామీలను విస్మరిస్తే ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తిరగబడే రోజు సమీపంలోనే ఉందన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి మాజీ చైర్మన్ కూరాకుల నాగ భూషణం, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు ఆర్ జే సి క్రిష్ణ, కిషన్ నాయక్, పడాల నాగరాజు, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కవిత పర్యటనలో బిఆర్ఎస్ నేతల డుమ్మా

అప్పల నర్సింహపురంలో స్థానిక జాగృతి నాయకురాలు ఇంటికెళ్లి పరామర్శించారు. అలాగే జిల్లా కేంద్రమైన ఖమ్మంలో ఇటీవల మృతి చెందిన వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్ లాల్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పర్యటనకు వచ్చిన కవిత ప్రోగ్రాం లో కీలక బిఆర్ఎస్ నేతలు ఎవ్వరూ పాల్గొనడంపై ఆపార్టీలోనే తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతోంది.బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కానీ,అధికారం కోల్పోయిన కూడా ఆమె జిల్లా పర్యటనకు వస్తున్నారంటే ముఖ్య నేతలు ఆమెకు ఘన స్వాగతం పలకడం తో పాటు,ఆమె పర్యటనలో బల ప్రదర్శనకు పోటీ పడేవారు.పాలేరు నియోజకవర్గ పర్యటనలో ఆనియోజకవర్గా ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పాల్గొనక పోవడమే కాక,ఆయన అనుచరులెవ్వరు కూడా దరిదాపులోకి రాలేదు.గతంలో పాలేరు కు వస్తున్నారంటే జిల్లా సరిహద్దు ప్రాంతమైన నాయకనగూడెం వద్దకు వెళ్లి గజమాలలతో సత్కరించి వాహనాల ర్యాలీతో జిల్లాలోకి ఆహ్వానించేవారు. ఆమె నాయకత్వం వర్ధిల్లలంటూ పోటీలు పడి వీడియో,ఫోటోలకు ఫోజులు ఇచ్చేవారు.ఈసారి మాత్రం అలాంటి ఆర్భాటమేమి కనిపించలేదు.అప్పల నర్సిం హపురం లో జాగృతి నాయకురాలి ఇంటి వద్దకు కవిత చేరుకోవడానికి గంట ముందే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు వెళ్లి,ఆ కుటుం బాన్ని పరామర్శించి రావడం గమనార్హం. ఖమ్మంలో నివాసం ఉంటున్స్వర్గీయ వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆమె ఖమ్మం చేరుకోగా,ఆ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ కూరకుల నాగ భూషయ్య,నగర బిఆర్ఎస్ అధ్యక్షులు పగడాల నాగరాజు, మరో బిఆర్ఎస్ నేత ఆర్జేసి కృష్ణ మాత్రమే పాల్గొన్నారు. గతంలో కవిత జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తో పాటు నియోజకవర్గ ఇంచార్జ లు,మాజీ ఎమ్మెల్యే లు,ఎమ్మెల్సీ లు,ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్ ల నుంచి మొదలుకుని చోటమోటా లీడర్లందరూ పాల్గొనే వారు.ఇటీవల కవిత మాజీ ముఖ్యమంత్రి అయిన తన తండ్రి కేసీఆర్ కు బహిరంగ లేఖ రాయడం,తన అన్న కేటీఆర్ తోవిభేదాలు రావడంతో నేతలెవ్వరూ ఆమె పర్యటనలో పాల్గొనకూడదన్నట్లు తెలిసింది.దింతో పాటు కవిత పర్యటనలో ఎక్కడా బిఆర్ఎస్ జెండాలు కనిపించలేదు.కేవలం జాగృతి కండువాలు మాత్రమే నాయకులు వేసుకున్నారు.ఆమె పర్యటనకు ముందు పార్టీ హైకమాండ్ నుంచి సంకేతాలు రావడం వల్లనే నేతలెవ్వరూ పాల్గొనలేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# జూన్ నెలలో 109 శాతం బొగ్గు ఉత్పత్తి

(మొదటి పేజీ తరువాయి..)

సంవత్సరం జూన్ నెలకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించబడిన 11.27 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యానికి గాను 12.23 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 109శాతం ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించడం జరిగినది ఏరియా జీఎం శాలెంరాజు చెప్పారు. బుధవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. అదే విధంగా 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు 37.40 లక్షల టన్నులకు గాను 38.29 లక్షల టన్నులు ఉత్పత్తి చేసి 102 శాతం ఉత్పత్తి లక్ష్యం సాదించామని, రోడ్డు, రైల్ ద్వారా 13.75 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ నెల వరకు 41.94 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిగినది అని అలాగే నూతనంగా అనుమతులు వచ్చిన వీకే ఓసి ప్రాజెక్ట్ పనులు అతి త్వరలో ప్రారంభిస్తామని కొత్తగూడెం ఏరియా జిఎం వెల్లడించారు. కొత్తగూడెం ఏరియా ఇప్పటి వరకు 668 వారసులకు కారుణ్య నియామకాల క్రింద ఉద్యోగ అవకాశాలు కల్పించటం జరిగినధి మరియు 72 మందికి ఉద్యోగం బదులు ఏక మొత్తం చెల్లించటం జరిగినది. ఒకరికి నెలవారి బృతి మంజూరు చేయటం జరిగినది. గత ఆర్థిక సంవత్సరం(202425) లో 10 లక్షల వరకు ఇంటి రుణం పై వడ్డీ ని కొత్తగూడెం ఏరియా 315 దరఖాస్తులకు గాను 60 మందికి ఇంటి రుణంపై వడ్డీని ఇవ్వడం జరిగింది మిగిలిన 255 మందికి సరైన పత్రాలు సమర్పించినచో మంజూరు పత్రాలు అందచేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్. ఓ. టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఏజిఎం (ఫైనాన్స్) కే. హాన సుమలత, డి.జి.ఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు, డి.జి.ఎం (ఐ.ఈ) ఎన్. యోహాన్, ప్రాజెక్టు ఆఫీసర్ జికెటిసి ఎం. శ్రీ రమేష్, డిజిఎం (ఈ ఎం) టి. శ్రీకాంత్, డివై పిఎం హరీష్ గోవర్ధన, సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్ సాగర్ మరియు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంధి పాల్గొన్నారు.

# నాగరాజు మృతి సిపిఐకి తీరని లోటు

## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి

చింతకాని,ప్రభాతవార్త



సీపిఐ నాయకులు ఆవుల నాగరాజు మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి పేర్కొన్నారు. వందనం గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు ఆవుల నాగరాజు బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర సమితితో సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి వందనం చేరుకొని నాగరాజు మృతదేహంపై పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈసందర్భంగా జమ్ముల మాట్లాడుతూ నాగరాజు వందనం గ్రామంలో పార్టీ ఎదుగుదలకు ఎంతో కృషిచేశాడని బ్రతికినంత కాలం నిబద్ధత గల కమ్యునిస్టుగా బ్రతికాడన్నారు. పార్టీ పిలుపిచ్చిన ప్రతి కార్యక్రమంలో నాగరాజు ముందుండేవారని గుర్తు చేసుకున్నారు. నాగరాజు కుటుంబానికి పార్టీ ఎల్లవేళా అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో పార్టీ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు, మండల కౌన్సిల్ సభ్యులు గోగుల ఆది, బొ మల్లేశ్వరరావు, అమర్లపుడి వెంకన్న సిపిఐ గ్రామ నాయకులు ఆవుల మంగయ్య ఉన్నారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

(మొదటి పేజీ తరువాయి..)

నాగేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిం చారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికా హారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌలిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్య త్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు.

కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమ ంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు
- అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసుల సేవలు పొందండి
- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, జూలై 2 – ప్రభాతవార్త:



ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది.కావున కాలి నడకన మరియు వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు మరియు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24 7 అందుబాటులో ఉండే విధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు.ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి

ఖమ్మం కార్పొరేషన్ జూలై 2 ప్రభాత వార్త



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ జూబ్లీ పుర, సారధి నగర్ లలో సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను లబ్ధిదారులైన చుంచు మంజూష ఆదూరి మేఘన చెక్కులను కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ వారి ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు గారి సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి చెక్కులను మంజూరు చేయించడం జరిగిందని పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు గారు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర వీతీది అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, స్థానికులు చుంచు వెంకటేశ్వర్లు, సాయి పాల్గొన్నారు.

# 40 మంది ఖమ్మం కళాకారుచే అద్భుతంగా శకుని 2.0 నాటకం

ఖమ్మం కల్చరల్ జూలై 2 ప్రభాతవార్త:

ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు యూనిట్ థియేటర్ సంయుక్త నిర్వహణలో ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన డైరెక్టర్, రైటర్ ,యాక్టింగ్ ట్రైనర్ చిన్న గంతోటి ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా ఆరు సంవత్సరాల నుండి 65 సంవత్సరాల వారి వరకు 40 మంది విద్యార్థులు ఉచిత శిక్షణ పొంది మొట్ట మొదటి ప్రదర్శనగా, శకుని 2.0 అనే అద్భుతమైన నాటకం , సినిమాటిక్ లెవెల్ లో ప్రదర్శించడం జరిగింది, భయానక దృశ్యాలు, యమధర్మరాజు ప్రవేశం, బోనాల జాతర, అమ్మవారి ఆగమనం, ముఖ్యంగా కథ ప్రతినాయకుడు పాత్ర, మరియు చిన్నపిల్లల ఆహార్య హావాభావాల సన్నివేశాలు, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసినవి, చివరి దశలో కళాక్షేత్రంలో పవర్ కట్ అయినా సరే ప్రేక్షకులు మొబైల్ ఫోన్ లైట్లు వేసి, ఆ వెలుగులో లాస్ట్ సీన్ వరకు నిలబడి వీక్షించి, నటులను అభినందించటం గొప్ప విశేషం, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మామిడి హరికృష్ణని ఆహ్వానించగా , స్థానిక కళాసంస్థల ప్రముఖులు, కళాపోషకులు, అధిక సంఖ్యలో ప్రేక్షకులు విచ్చేసి విజయవంతం చేయడం జరిగింది.

# బచ్చోడు గ్రామంలోఅనుమతులు లేని ప్రవేటు పాఠశాల

-అర్హత లేని వారితో విద్య బోధన
-ఇంటినే పాఠశాలగా మార్చిన ట్యూషన్ మాస్టర్
-అదే ఇంటిలో విద్యార్థులకు పొంచి ఉన్న బాయి గండం.
-పాఠశాల ఆవరణంలో కనిపించని ఆట స్థలం.!
-ఇరుకు గదుల నడుమ విద్యార్థులకు విద్యా బోధన
-భద్రత,అనుమతి లేని వాహనంలో విద్యార్థుల తరలింపు
-పాఠశాల, వ్యాన్, పుస్తకాల ఫీజులంటూ వేలల్లో వసూలు చేసి లక్షలు కూడగట్టుకుంటున్న వైనం.!!



తిరుమలాయపాలెం, జూలై 02(ప్రభాత వార్త): విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ గుర్తింపులేని ప్రైవేట్ పాఠశాలను ఏర్పాటు చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడు ఓ ప్రైవేట్ పాఠశాల యజమాని. అధికారిక గుర్తింపు తీసుకోకుండా ఇదే పాఠశాల అని చెప్పి ఓ ఇంటిని కొనుగోలు చేసి ఆ ఇంటినే పాఠశాలగా మార్చి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడు. వారి తల్లిదండ్రులపై ఆర్థికంగా భారం మోపుతూ, ఆకర్షణీయమైన బ్యానర్స్, పోస్టర్లు వేసి పెద్దఎత్తున అడ్మిషన్లు ప్రారంభించాడు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని సంవత్సరాలుగా ట్యూషన్ మాస్టర్ గా కొనసాగుతూ, సంవత్సరం క్రితం బచ్చోడు గ్రామంలోని ఓ ఇంటిని కొనుగోలు చేసి అదే ఇంటిని పాఠశాలగా మార్చాడు ట్యూషన్ మాస్టర్, అర్హత లేకున్నా అధికారులను మాయ చేసి, గ్రామపంచాయతీ నుండి గ్రామములో ఉన్న ప్రభుత్వ పాఠశాలల నుండి ఎటువంటి అనుమతులు లేకుండ అధికారులను మేనేజ్ చేసుకొని, విద్యార్థుల జీవితంతో చెలగాటమాడుతున్నారు. కనీస వసతులు లేకుండా, పిలగాలు తిరిగేందుకు విశాలంగా స్థలం లేని ఆ ఇంట్లో పాఠశాల ఏర్పాటు చేసి, అర్హత లేని వారితో, ఇరుకు గదుల నడుమ విద్య బోధన నేర్పిస్తూ, పిల్లల తల్లిదండ్రులను మోసం చేస్తూ, వారిపై ఆర్థిక భారం మోపుతూ విద్య చట్టానికి తూట్లు పొడుస్తున్నాడు.



**-విద్యార్థులకు పొంచి ఉన్న బావి గండం.!**

పూర్వం పట్టిన ఇల్లు కావడంతో అదే ఇంట్లో పిల్లలు వెళ్లే పక్కనే ఓ పురాతనపు బావి ఉన్నది. దానిని పూర్తకుండా అలాగే ఉంచారు. కనీసం ఆ స్కూల్లో అటెండర్, ఆయా లు కూడా లేని పరిస్థితి. ఒక క్షణం అటు ఇటు అయితే పిల్లలు బావిలో పడి ప్రాణాలు కోల్పోయాయి పరిస్థితి కూడా ఉన్నది. ఇవన్నీ గమనించకుండానే అధికారులు పర్మిషన్ ఇచ్చారని ట్యూషన్ మాస్టర్ చలామణి పోతున్నాడని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

**-భద్రత, అనుమతి లేని వాహనంతో విద్యార్థులను తరలింపు**

భద్రత, అనుమతి లేని ఓ ప్రైవేట్ వాహనంలో విద్యార్థులను పాఠశాలకు, వారి ఇండ్లకు తరలిస్తున్నాని, ఆ వాహనం కుక్కనీసం అనుమతి కూడా లేదని, పిల్లలు ఎక్కి వాహనాన్ని అత్యంత వేగంగా నడుపుతున్నాడని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి పర్మిషన్ లేని ప్రైవేట్ పాఠశాలను అక్కడి నుండి తొలగించి, ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన పెంచుతూ, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.




# జులై 9 న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం తోకల నరేష్ అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ మాట్లాడుతూ ... జులై 9న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె జరుగుతుందని కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. 8 గంటల పని దినాన్ని కార్మికులు పోరాటం నిర్వహించి తెచ్చుకుంటే, నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మికులకు తీవ్ర అన్యాయం చేసినట్లేనని విమర్శించారు. కార్మికులకి కనీస అవసరాలని కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాయని, అంగన్వాడి, ఆశ, గ్రామపంచాయతీ, మధ్యాహ్న భోజన కార్మికులు, వీవోఏ, మిసిని భగీరథ తదితర కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తదితర డిమాండ్లతో నిర్వహించేఈ సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు చంటి, వివిధ రంగాల మండల నాయకులు భవాని, రామకృష్ణ, చెల్లెమ్మ, కుమారి, కోటి, జానకి, రమేష్ ,సుధాకర్,ప్రకాష్ సాయి, తదితరులు పాల్గొన్నారు.



# జూలై 9న జరిగే సమ్మెను జయప్రదం చేయండి

**చర్ల, ప్రభాతవార్త :**

ఎనిమిది గంటల పని చట్టాన్ని రద్దుచేసి ఇష్టానుసారంగా పనిగంటలు పెంచుకునేందుకు ప్రభుత్వాలకు యాజమాన్యాలకు అవకాశం కల్పించేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు చర్ల మండల కన్వీనర్ పాయం రాధాకుమారి కార్మికులకు విజ్ఞప్తి చేశారు. చర్ల మండలంలో సమ్మె జయప్రదం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన పలు సమావేశాల్లో ఆమె మాట్లాడారు. సుదీర్ఘ పోరాటాలు వందల మంది కార్మిక నాయకుల యొక్క ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న హక్కులను కేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని, హక్కుల్ని రక్షించుకునేందుకు సమ్మెలో అందరూ పాల్గొనాలని ప్రచారం చేశారు. ప్రచారంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు చంద్రకళ, సుజాత, వరలక్ష్మి, సబిత, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ సీనియర్ నాయకులు నాగమణి ,లక్ష్మీ,దేవి ,లలిత,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ జె సి కృష్ణ

**ఖమ్మం జూలై 2, ప్రభాత వార్త:**

ఖమ్మం పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఆర్ జె సి విద్యాసంస్థల అధినేత ఆర్ జె సి కృష్ణ , మాజీ డిసిసి బి చైర్మన్ కూరాకుల నాగభూషణం తదితరులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందించి శాలువాతో సన్మానించారు. గతంలో పలుమార్లు ఖమ్మం విచ్చేసిన సందర్భంగా ఆర్ జె సి కృష్ణను కలిసి ఆరోగ్య యోగక్షమాలు అడిగి, తాజా రాజకీయ పరిణామాలపై ఆయనను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బీసీ సంఘాలను సంఘటిత పరిచి మున్నూరు కాపు సంక్షేమ సంఘాన్ని మరింత పటిష్టం చేసేందుకు ఆర్ జె సి కృష్ణ కృషి చేస్తున్నందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.



## నేరాలు-దారుణాలు

# యువకుడు ఆత్మహత్యాయత్నం

**పినపాక ప్రభాతవార్త, జూలై 2:**

ఉద్యోగం రాలేదని యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటన మండలంలో బుధవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన పూనెం సంప్రీత్ ను మణుగూరు సింగరేణి ప్రైవేటు సెక్యూరిటీలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఓ దళారీ లక్ష 1.50 వేలు తీసుకొని ఉద్యోగం ఇప్పించకపోగా మరో మారు 30,000 కావాలని డిమాండ్ చేయడంతో చేసేదేమీ లేక మోసపోయానని తెలుసుకొని,ఉద్యోగం రాక,మనస్థాపంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు.కుటుంబ సభ్యులు వైద్య నిమిత్తం మణుగూరు వంద పడకల ఆసుపత్రి కి తరలించగా,పరిస్థితి విషమించడంతో భద్రాచలం తరలించినట్లు తెలిపారు.

# తిప్పన పల్లిలో కోళ్లు దొంగలు బీభత్సం...

- మసీద్ మరుగు దొడ్లో కోళ్లను దాచిన దొంగలు...
- భయాందోళనలో గ్రామస్తులు



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామంలో దొంగలు బీభత్సం రోజురోజుకి పెరిగిపోతుంది గతంలో రైతు పొలాల్లో ఉన్న వ్యవసాయ మోటర్ల వైర్లు కల్లాలల్లో ఉన్న మిర్చి దొంగిలించిన దొంగలు రూట్ మార్చి ఏకంగా గ్రామంలోనే దొంగతనాలకు తెగబడ్డారు అందులోని భాగమే గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత గుర్తు తెలియని కొందరు వ్యక్తులు గ్రామంలోని సుమారు 10 నుండి 15 ఇండ్లలో నుండి లక్ష రూపాయలు విలువచేసే 70 నుండి 80 పైగా నాటు కోళ్లను దొంగిలించి సుజాతనగర్ వెళ్లే రోడ్డు ప్రక్కనే ఉన్న మసీద్ ఆవరణంలో ఉన్న మరుగుదొడ్లలో దాసి ఉంచగా మసీదులో ఉన్న ఓ వ్యక్తి అలికిడికి లేచి చూసి కేకలు వేయగా కోళ్లను వదిలి పారి పోయినారు ఉదయాన్నే కోళ్ల మాయమైనట్లు గుర్తించిన బాధితులు గ్రామాల్లో వెతుకులాటగా మసీద్ ఆవరణంలో ఉన్న బాత్రూంలో ఉన్నట్లు గుర్తించి ఎవరి కోళ్లను వాళ్ళే తీసుకుపోవడం జరిగింది ఇదే విషయంపై గ్రామంలో ఇన్ని కోళ్లను అరవకుండా పట్టుకోవడం పై ఆరా తీస్తే జండూబామ్ రాసి ముక్కు వద్ద పెడితే కొన్ని గంటల వరకు స్పృహ కోల్పోయి ఉంటాయని గ్రామస్తులు తెలుపుకొస్తున్నారు.

# విద్యార్థులకు చేయూత ట్రస్ట్ సాయం...

**కొణిజర్ల జూలై 02 ప్రభాతవార్త :**



మండల పరిధిలో చిన్నమునగాల గ్రామ ఎస్సి కాలనీలో గల ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు చేయూత ట్రస్ట్ సభ్యులు, స్థానిక గ్రామ అధికారిణి చిట్టెమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యావతితో కలిసి నోట్ పుస్తకాలు, పెన్నులు అందించినారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు, తాటిపూడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాపగంటి రవి మాట్లాడుతూ సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది వికసించాలంటే విద్యతోనే సాధ్యం అవుతుందని,విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకొని, గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు నాగమల్లేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాపగంటి చిన్నబాబు, పాపగంటి రాజేష్, అంగన్వాడీ టీచర్ ప్రిస్కెల, ఆశ వర్కర్లు పాపగంటి కస్తూరి, బంక రాంబాయి, తదితరులు ఉన్నారు.

# చిన్నారులకు అర్ధమయ్యే రీతిలో ఇంగ్లీష్ పాఠాలు బోధించాలి

-వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలి

-ప్రతిరోజు వంటగది శుభ్రం చేసి మెనూ ప్రకారం వేడిగా ఉన్న ఆహారాన్ని వడ్డించాలి

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు చదువుతోపాటు వారికి ఇష్టమైన కళల పట్ల మక్కువ కలిగించి వారిలో దాగివున్న ప్రతిభా నైపుణ్యాలను వెలికి తీయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల పరిసరాలు తరగతి గదులు లైబ్రరీ రూము విద్యార్థులకు బోధిస్తున్న పాఠ్యాంశాలను ఆయన పరిశీలించారు. ముందుగా మూడో తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న పిల్లలకు ఇంగ్లీష్ పదాలను బోర్డుపై వ్రాయించి వాటి అర్థాలను తెలుగులో చెప్పించుకున్నారు. అనంతరం ఆరు నుండి 9వ తరగతి వరకు నిర్వహిస్తున్న క్లాసులను ఉపాధ్యాయులు బోధిస్తున్న బోధనా తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. చిన్నారులకు వారికి అర్థమయ్యే రీతిలో



ఇంగ్లీష్ పదాలను వారి చేత బోర్డుపై రాయించి వాటి అర్థాలను తెలుగులో పూర్తిగా చెప్పేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఈ సంవత్సరం ప్రతిరోజు బోధించే పాఠ్యాంశాలతో పాటు అదనంగా విద్యార్థులకు ఇష్టమైన వ్యాసరచన, క్విజ్, నాటిక లు, ఏకపాత్రాభినయానికి సంబంధించిన కళల పట్ల అవగాహన కల్పిం చాలని ఉపాధ్యాయుల కు సూచించారు. వాటికి సంబంధించిన ప్రణాళికలు రూపొందించి అన్ని పాఠశాలలకు పంపిస్తామని ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. వర్షాకాలం నడుస్తున్నందున విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, విషపూరితమైన క్రిమి కీటకాలు సంచరిస్తూ ఉంటాయని కనుక రాత్రిపూట విద్యార్థులు ఎవరు బయటకు రాకుండా చూడాలని, ప్రతిరోజు వంటగది శుభ్రం చేసి మెనూ ప్రకారము విద్యార్థులకు వేడిగా ఉన్న ఆహారాన్ని వడ్డించాలని అన్నారు. పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల చుట్టూ వర్షపు నీరు నిలవకుండా సైడ్ డ్రైన్లు శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నరసింహారావు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# ఏజెన్సీ ప్రాంతంలో డా.కమల రాజశేఖర్ సేవలు అభినందనీయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలంఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో సుదీర్ఘకాలంగా చిన్నపిల్లలకు వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ రాజశేఖర్‌తో పాటు పలు స్వచ్ఛంద సంస్థలలో భాగస్వామి అవటంతో పాటు లైన్స్ క్లబ్ వికాస తరంగిణి ఆధ్వర్యంలో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమల రాజశేఖర్ దంపతుల సేవలు అభినందనీయమని డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఆది సతీష్‌బాబులు అన్నారు. బుధవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డాక్టర్ రాజశేఖర్‌ని కలిసి అభినందిస్తూ జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ... కరోనా సమయంలో దుమ్ముగూడెం కూనవరం మండలాల్లోని అనేక ఏజెన్సీ గ్రామాల్లోని గిరిజనులకు నిత్యవసర వస్తువులను కమలా రాజశేఖర్ దంపతులు అందించారని గుర్తు చేశారు. డాక్టర్ రాజశేఖర్ పట్టణంలో స్వాతి హాస్పటల్ ని నెలకొల్పిన నాటి నుండి ఈ ప్రాంత చిన్నారులకు అత్యున్నతమైన కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందిస్తూ చిన్నారుల పాలిట సంజీవనిగా నిలిచారని కొనియాడారు. ఇటీవల లైన్స్ క్లబ్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన కమల ఏజెన్సీ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు పోసి, మాజీ నాయకులు పారిల్లి సంతోష్ కుమార్, సిఐటియు నాయకులు ఎంపీ నర్సా రెడ్డి, బండారు శరత్ బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

-సీపీయం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు



సారపాక, ప్రభాతవార్త :

వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండి సరైన వైద్యం అందించాలని సీపీయం పార్టీ బూర్గంపహాడ్ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. మారుమూల గ్రామాలలో హెల్త్ క్యాంపులు పెట్టాల్సిన అవసరం ఉందని, ప్రతి ఇంటిలో బ్లీసింగు చల్లించాలని, ఆ ప్రాంతం చుట్టుపక్కల చల్లించేలా ఉన్నత అధికారులు దృష్టి సారించాలని కోరారు.లేదంటే డెంగ్యూ, మలేరియా జ్వరాలతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు కూడా దోమలు వ్యాప్తి చెందకుండా నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు.

# ఈ నెల 4న కాంగ్రెస్ పార్టీ నిర్వహించే సభకు తరలి రండి

-టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్




చర్ల, ప్రభాతవార్త :

ఈ నెల 4వ తేదీన హైద్రాబాద్ ఎల్‌బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ భారీ బహిరంగ సభకు గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు తరలి రావాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ బుధవారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. సభకు ముఖ్య అతిధిగా భారత జతీయ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరుకానున్నారని, అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మీనాక్షి నాటరాజన్, ఇతర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, తదితరులు పాల్గొనున్నారని, కావున ఈ భారీ బహిరంగ సభను విజయవంతంగా జరిగేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు.




# కుసుమ హరినాథ్ బాబా జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

దేవాదాయ ధర్మదాయ శాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం అతి సమీపాన రంగానాయకుల గుట్ట మీద వేంచేసి ఉన్న శ్రీ కుసుమ హరినాథ్ బాబా దేవస్థానంలో బుధవారం శ్రీ స్వామివారి 160 వ జన్మదిన పూజా క్రతువులు ఘనంగా జరిగాయి. సందర్భంగా శ్రీ స్వామివారికి పంచా మృతాలుతో అభిషేకం అలంకరణ, విశేష పూజలు, తదుపరి తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. పూజా కార్యక్రమంలో ఆలయ పాలకమండలి చైర్మన్ యక్కటి. శ్రీనివాసరావు, సభ్యులు తంబళ్ల కృష్ణార్జునరావు, శ్రీరంగం నరసింహ చార్యులు, పునుగుపాటి సీత, ఆలయ అర్చకులు శ్రీరంగం నరసింహచార్యులు, శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ చైర్మన్ జాస్తి గంగా భారతి,ఆలయ సిబ్బంది చారి, భక్తులు పాల్గొన్నారు.



# వర్షాల్లో కూడా మ్యూజియంకు సందర్శకులు రావడం సంతోషకరం

-ఐటిడిఏ పీవో బీ.రాహుల్

భద్రాచలం, ప్రభాతవార్త :



వర్షాలు కురుస్తున్న ట్రైబల్ మ్యూజియంకు వచ్చే సందర్శకుల తాకిడి పెరుగుతూనే ఉందని, దేవస్థానం కు వచ్చే భక్తులు తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించి గిరిజన వంటకాలను ఆస్వాదించడం సంతోషకరమని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. బుధవారం ట్రైబల్ మ్యూజియం నకు వచ్చే సందర్శకుల గురించి మ్యూజియం నిర్వహకుల ద్వారా ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవస్థానంకు వచ్చే భక్తులు తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియంను సందర్శించడానికి భద్రాచలం ఆటో రిక్షా యూనియన్ లతో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కల్పించడంతో ఆటో డ్రైవర్ల సహకారం వలన భక్తులు మ్యూజియంను సందర్శిస్తున్నారని, హైదరాబాదు నుండి వచ్చిన మహిళా భక్తులు ఆటో రిక్షాల ద్వారా ట్రైబల్ మ్యూజియం అడ్రస్ తెలుసుకొని మ్యూజియంను సందర్శించి పాత తరం గిరిజన పెయింటింగ్ చిత్రాలు కళాఖండాలు తనివి తీర చూసి ఆనందం వ్యక్తం చేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ ప్రభాకర్ రావు, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి, సిబ్బంది మాధవి, మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎస్సైగా మేడా ప్రసాద్

బూర్గంపహాడ్ ,జూలై 3, ప్రభాతవార్త:



బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్ లో బదిలీలలో భాగంగా ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ రాజేష్, కొత్తగూడెం విఆర్ కు బదిలీ అయ్యారు. మణుగూరు ఎస్ఐగా విధులు నిర్వహించిన మేడ ప్రసాద్ బదిలీలో భాగంగా బుధవారం బాధ్యతలు చేపట్టారు.

# నాలుగు లేబర్ కోడులను వెంటనే రద్దు చెయ్యాలి...

**- ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి**

**- కార్మిక సంఘాల జేపీసీ నాయకుల పిలుపు**



**కొత్తగూడెం టౌన్, జూలై 2 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా లోని జీకేఓసి, ఏరియా స్టోర్స్‌లో బుధవారం కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్స్ పెట్టడం జరిగింది. ఈ మీటింగ్ లో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్, సీఐటీయూ బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు, ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.వీరాస్వామి మాట్లాడుతూ... కర్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బ్రిటిష్ కాలం నుండి 44 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 9 న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మికులంతా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ ఒక్కరోజు దేశవ్యాప్త సమ్మెతో కార్మిక శక్తి ఏంటో కేంద్ర ప్రభుత్వానికి తెలిసే విధంగా సింగరేణి సంస్థను పరిరక్షించే విధంగా జాతీయ సంఘాల జేఏసీ దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని, కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. కొత్తగూడెం ఏరియాలోని అన్ని సంఘాల నాయకులు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా జేఏసీ నాయకులు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్ , జీకేఓసి పిట్ కార్యదర్శి ఎం ఆర్ కే ప్రసాద్ తిగిగిది సీనియర్ నాయకులు బ్రాంచ్ సహాయ కార్యదర్శి,గట్టయ్య,సాంబమూర్తి, శేషగిరిరావు, సందబోయిన శ్రీనివాస్, హీరాలాల్ ,కోటి,రవి,వింజపురి వినయ్, ప్రసాద్, దండ శ్రీనివాస్, సాగర్ ,సురేష్,సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, అవినాష్, లిఖిత్, దీక్షిత్, నాగరాజు, రాజేష్, మొయినుద్దీన్, కుసన నరేందర్,వేముల నరేష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షుడిని కలిసిన గిరిజన ఉద్యోగులు



**కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త:**

గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హథీరామ్ నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సాగర్ రోడ్ శ్రీ వేధ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నూతన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గా ప్రమాణ స్వీకారం చేసిన మాజీ ఎం ఎల్ సి ఎన్ రామచంద్రరావును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి హథీరామ్ నాయక్, ఏ బి వి పీ నుండి ఆర్ ఎస్ ఎస్ యువమోర్చ విద్యార్థి సంఘంలో అనేక పోరాటాలు చేసిన ఘనత ఆయనది అని విద్యార్థి సంఘం నాయకుడి నుండి జాతీయ స్థాయిలో పార్టీ పదవులు చేశారని అన్నారు. మహబూబ్నగర్, రంగరెడ్డి, హైదరాబాద్ ఎంఎస్‌సిగా పనిచేశారు. అందుకు పార్టీ గుర్తించి రాష్ట్ర అధ్యక్షులుగా నియమించినదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు జల్లరపు శ్రీనివాసరావు, దరావత్ బాలాజీ నాయక్, మండల అధ్యక్షులు గాంధీ నాయక్, శంభు నాయక్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి...

**- కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు ఈ సమ్మెతో కలగాలి**

**- టీబీజీకేఎస్ స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ**



**కొత్తగూడెం టౌన్, జూలై 2 - ప్రభాతవార్త:**

ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం స్టేట్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపుకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం జీకే ఓసీలో ఏర్పాటు చేసిన కార్మిక యూనియన్ల జేఏసీ సమావేశంలో కాపు కృష్ణ మాట్లాడుతూ... కార్మికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ఈ సమ్మెతో కనువిప్పు కలగాలని చెప్పారు. 44 కార్మిక చట్టాలను కుదించి, 4 లేబర్ కోడ్‌లుగా మార్చడాన్ని వ్యతిరేకించారు. కార్పొరేట్ సంస్థలకు కార్మికులను కట్టు బానిసలుగా మార్చే కుట్రను ఖండించాలని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ మెంబర్ కాగితపు విజయ్ ఫిట్ సెక్రెటరీ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# బీఎంఎస్‌లో చేరికలు

**- జూలై 9న జరిగే సమ్మెలో ఎవరూ పాల్గొనవద్దు**




**రుద్రంపూర్, జూలై 2 - ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖనిలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం (బీఎంఎస్) ఆధ్వర్యంలో పిట్ మీటింగ్ గంధం సతీష్ అధ్యక్షతన జరిగింది. దేశవ్యాప్తంగా బీఎంఎస్ యూనియన్‌లో కొనసాగుతున్న చేరికలతో ప్రేరితమై ఈ సమావేశంలో ఓవర్‌మన్ భూక్య రాజేష్, ఫిట్టర్ ధరావత్ నాగేశ్వరరావు, జనరల్ అసిస్టెంట్లు మాలోత్ సుధాకర్, బి. కృష్ణ, ఏ. మోహన్ తదితరులు బీఎంఎస్‌లో చేరారు. వారికి పి. మాధవ నాయక్, టి.ఎస్. పవన్ కుమార్ యూనియన్ కండువాలు కప్పి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరము మైన్ మేనేజర్ శ్యాం ప్రసాద్‌ను నూతనంగా బిఎంఎస్ లో చేరిన వారిని పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి, జెబిసిసి సభ్యులు పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... జూలై 9న కొన్ని కార్మిక సంఘాలు రాజకీయ ఉద్దేశాలతో పిలిచిన దేశవ్యాప్తంగా సమ్మెలో భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) పాల్గొనదని స్పష్టం చేశారు. దేశంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం నాలుగు కొత్త కార్మిక కోడ్‌లుగా రూపుదిద్దిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వాటిలో వేతనాల కోడ్ 2019, సామాజిక భద్రత కోడ్ 2020లను బీఎంఎస్ స్వాగతించిందని పేర్కొన్నారు. ఈ కోడ్‌ల ద్వారా అన్ని రంగాల్లో పనిచేసే కార్మికులకు కనీస వేతన హక్కు, గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికులకు సామాజిక భద్రత వంటి అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని వివరించారు. రాజకీయ ప్రయోజనాల కోణంలో కొన్ని కార్మిక సంఘాలు జూలై 9 సమ్మెకు పిలుపునిస్తున్నప్పటికీ, బీఎంఎస్ మాత్రం కార్మికుల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా రాజకీయాలకతీతంగా వ్యవహరిస్తుందని చెప్పారు. అందుకే కార్మికులు బాధ్యతాయుతంగా వ్యవహరించి ఆ సమ్మెలో పాల్గొనరాదని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టి.ఎస్. పవన్ కుమార్ (చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ), మొగిలిపాక రవి (ఏరియా ఉపాధ్యక్షుడు), గంధం సతీష్ (జాయింట్ సెక్రటరీ), ఉదయ్ (కిష్టారం ఓసీ ఫిట్ సెక్రటరీ), ఇనుపనూరి నాగేశ్వరరావు, అల్లి ప్రకాష్, రంజిత్, బి.రాజేష్, డి.నాగేశ్వరరావు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ఆటో యూనియన్ గణేష్ టెంపుల్ అధ్యక్షుడిగా సమ్మయ్య

**కొత్తగూడెం టౌన్, జూలై 2 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం నుండి అని శెట్టిపల్లి మరియు బొమ్మల పెల్లికి వెళ్లే ఆటో సభ్యులు నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి అడ్డా అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ అడ్డ అధ్యక్షునిగా సమ్మన్న తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది. వారికి జిల్లా కమిటీ ద్వారా శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. రాష్ట్ర అధ్యక్షులు జమలన్న ఆదేశానుసారం జిల్లా కార్యదర్శి మర్రి కృష్ణ, పట్టణ కార్యదర్శి ఎస్ డి పాషా ల ఆధ్వర్యంలో ఈ అడ్డా కమిటీని వేయడం జరిగినది అనంతరం రెండు సంవత్సరాలకు గాను పూర్తిస్థాయి కమిటీని వెల్లడించడం జరిగినది. అడ్డ వర్కింగ్ ప్రెసిడెంట్గా రామ్మూర్తి, కార్యదర్శిగా వాసు, ఉపాధ్యక్షులుగా పూర్ణచంద్రరావు , ఎస్. రవి, ఆర్గనైజర్ గా కుమారస్వామి, జు.జగదీష్ జగదీష్, కోశాధికారిగా సందీప్ మరియు గౌరవ సలహాదారుగా కిషన్ కమిటీ సభ్యులుగా ఉన్నారు.

# సీఎం, డిప్యూటీ సీఎంలకు అభినందనలు తెలిపిన నాయకులు

**కొత్తగూడెం టౌన్, జూలై 2 - ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క్‌లకు సింగరేణి కాలరీసు ఎస్సీ,ఎస్టీ ఉద్యోగస్థుల వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నంబర్ 140/2018 తరుపున అభినందనలు తెలిపారు. నాగార్జున సాగర్ బుద్ధవనం ప్రత్యేకా అధికారిగా మల్లేపల్లి లక్ష్మయ్య రెండవసారి నియమించ్చినదుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. బుధవారం హెడ్డాఫీస్ ఎదుట ఉన్న అసోసియేషన్ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూ...మల్లేపల్లి లక్ష్మయ్య 2016 నుంచి 2024 వరకు నాగార్జున సాగరలో బుద్ధవనం ప్రాజెక్టును ఎంతో శ్రద్ధతో అహో రాత్రులు కష్టపడి. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా గౌతమ బుద్ధుని జ్ఞాన ధ్యానమందిరంను రూపాకల్పనా చేశారన్నారు. తెలంగాణా రాష్ట్రములో ఉన్న నాగార్జున సాగరు బుద్ధవనం ప్రాజెక్టు మందిరంను ప్రపంచం పటంలో చూపించినందుకు, ఈరోజు ప్రపంచంలో ఒక్క బౌద్ధ పర్యటక క్షేత్రం క ప్రసిద్ధికెక్కిందని అన్నారు. నాగార్జునసాగర్‌లో ఉన్న బౌద్ధవనం ప్రాజెక్టు ఎంత ముఖ్యమైనదో ఇటీవల కాలంలో హైదరాబాదులో జరిగిన ప్రపంచ సుందరి మణులు. పోటీలకు వచ్చిన వారందరూ బౌద్ధవనం ప్రాజెక్టులో ఉన్న గౌతమ బుద్ధుని జ్ఞాన మందిరం దర్శించి ఎంతో పర్వశించిపోయారన్నారు. అంటే ఈ యొక్క బౌద్ధవనం ప్రాజెక్టును మల్లెపల్లి లక్ష్మయ్య కృషిఎంత ఉందో తెలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అంతోటి నాగేశ్వరరావు జనరల్ సెక్రెటరీ, మాలకొండయ్య కార్పొరేట్ ఏరియా లైజను ఆఫీసర్, కలవల చంద్రశేఖర్ లైజను ఆఫీసరు కొత్తగూడెం ఏరియ, పొన్నగంటి అంకుస్ కేంద్ర కమిటీ సభ్యులు, చెరుపల్లి నాగరాజు బ్రాంచ్ కమిటీ మెంబరు తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ సౌర్వతో బస్టాండ్లో మరుగుదొడ్లకు మూడు లక్షలు మంజూరు

## - మరుగుదొడ్లకు స్థలంను గుర్తించిన ఆర్టీసీ అధికారులు



**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండల ప్రజలు బస్టాండ్ లో మరుగుదొడ్లు లేక ప్రయాణికులతో పాటు మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలని. అఖిలపక్ష నాయకులు, తో. ప్రజా సంఘాలు పలుమార్లు అధికారులకు ఎమ్మెల్యేలకు ఆఖరికి కలెక్టర్కు వినుత పత్రాలు పలుమార్లు అందజేసినారు ఎట్టకేలకు కలెక్టర్ కరుణించారు వెంటనే చంద్రుగొండ బస్టాండ్లో మరుగుదొడ్లకు నిర్మించే విధంగా సంబంధిత అధికారులను ఆదేశించినారు బుధవారం కొత్తగూడెం బస్ డిపో బ్రాంచ్ మేనేజర్ తమ సిబ్బందితో చంద్రు గుండ చేరుకొని ఎంపీడీవో అశోక్ తో కలిసి బస్టాండ్ లో మరుగుదొడ్లను నిర్మించి అందుకు స్థలమును చూసి హద్దులు పాతి పంచాయితీ తిని శ్రీనివాసరావుకు స్థలమును అప్పజెప్పినారు అధికారుల సమక్షంలోనే కొలతలు కొలిచి మూడు లక్షల రూపాయల వ్యయంతో మరుగుదొడ్లను నిర్మించే అందుకు డ్రాయింగ్ ను పరిశీలించి త్వరలోనే పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని తెలిపారు ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులు మాట్లాడుతూ మండల ప్రజలతో పాటు పాత్రికేయులు మాకు సహకరిస్తే బస్టాండ్ మరి కొద్ది రోజుల్లోనే అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి...

## - జిల్లా వైద్యాధికారిణి స్పందన

## - ప్రభుత్వ దవాఖానాలో ప్రజలు వైద్యం చేయించుకోవాలి



**అన్నపురెడ్డిపల్లి, జూలై 02, ప్రభాతవార్త:**

వైద్య ఆరోగ్యశాఖ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్పందన, అసిస్టెంట్ మలేరియా అధికారి కుమార్ స్వామి.అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట గ్రామంల్లో పర్యటించారు.ఇళ్ళు పరిసరాల్లో నీటి నిల్వలున్న ప్రాంతాల్లో లార్వాలను గుర్తించి.పరిసరాల్లో నీటి నిల్వల ప్రాంతాల్లో లార్వా పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలకు వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.ల్యాబ్ రికార్డులను తనిఖీ చేశారు.ప్రస్తుత వర్షాకాలం సీజన్లో రోగులు ఆరోగ్య దృష్ట్యా వేరు వేరు రిజిస్టర్లుల్లో నమోదు చెయ్యాలని.ల్యాబ్ టెక్నీషియన్కు సూచనలు చేశారు.పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి.రికార్డులను తనిఖి చేశారు. ప్రతి ఇంటినీ వారానికి ఒక్కసారైనా సందర్శించి లార్వా నివారణ చర్యలు గూర్చి స్థానిక ఆరోగ్య కార్యకర్త,ఆశా కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ప్రస్తుతం భారీ వర్షాలు పరిస్థితిల్లో అందరూ అప్రమత్తంగా ఉండాలని.జ్వరాలతో బాధపడుతున్న వారు నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వ దవాఖానాలో వైద్యం చేయించుకోవాలని కోరారు.పరిసరాల పరిశుభ్రతతో డెంగ్యూ,మలేరియా బారిన పడకుండా ఉండవచ్చోని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ స్పందన, అసిస్టెంట్ మలేరియా అధికారి కుమార్ స్వామి,ఎర్రగుంట పిహెచ్సి వైద్యాధికారిణి ప్రియాంక,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీని కలిసిన ప్రత్యేక తెలంగాణ సమితి నాయకులు




**కొత్తగూడెం టౌన్, జూలై 2 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో 1969 ప్రత్యేక తెలంగాణ సమితి సంఘ కార్యదర్శి కే జి ఎస్ మాథ్యూస్ ఆధ్వర్యంలో 1969 ప్రత్యేక సభ్యుల బృందం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ని కలిసి వినతి పత్రం అందజేసి శాలువాలు పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమం అనంతరం ఉద్యమకారులను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో తొలి దశ ఉద్యమకారులందరూ ఎస్పీ కార్యాలయానికి రావడం వారందరి చేతుల మీదుగా ఈ సన్మానం అందుకోవడం ఆనందంగానూ, సంతోషంగాను ఉందని ఎస్పీ రోహిత్ రాజ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో ఉన్న మీరందరూ ఎటువంటి అవసరం ఉన్న నేరుగా తన కార్యాలయానికి వచ్చి కలుసుకోవచ్చని, ఉద్యమకారులకు ఎటువంటి సమస్యలు ఉన్న వాటిని తప్పకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే దిశలో సంబంధిత శాఖ అధికారులతో చర్చించి వారి సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు కృషి చేస్తానని ఎస్పీ రోహిత్ రాజ్ హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మాథ్యూస్ మాట్లాడుతూ... 1969 ఉద్యమకారుల డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు ప్రజావాణిలో 1969 ఉద్యమకారులకు రావలసిన ప్రభుత్వ పథకాలను, ప్రతి ప్రతి ఫలాలను సంపాదించుకోవడానికి డిమాండ్స్ తో కూడిన వినతిపత్రం అందించడానికి, 1969 ప్రత్యేక తెలంగాణ సాధన సమితి ఉద్యమకారులందరూ జూలై 7 తారీకు సోమవారం నాడు కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీగా వెళ్లనున్నట్లు, కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు కొనసాగే ఈ ర్యాలీకి పోలీస్ శాఖ నుండి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమకారుల సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కేజీ ఎస్ మాథ్యూస్ , ఎండి గౌస్ , ఎన్ మంగపతి, జి లక్ష్మీనారాయణ, పి వీర స్వామి , కే కొమరయ్య , పి రామచందర్ , ఎన్ కామేశ్వరరావు మరియు ఆ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నూతన డీఎంహెచ్వోను సన్మానించిన ఉద్యోగ సంఘాలు



**కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పబ్లిక్ హెల్త్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194, ఐఎన్టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో డీఎంహెచ్వోగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్. జయలక్ష్మిని మర్యాదపూర్వకంగా కలిసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పొరండ్ల శ్రీనివాస్, సెక్రటరీ జి.ఉమాదేవిగారు, జిల్లా చీఫ్ అడ్వైజర్స్ ఎండి. ఫైయాజ్ మోయుద్దిన్, బి. నాగభూషణం, జిల్లా కార్యవర్గ సభ్యులు సొంలానాయక్ గారు,లి.రామచంద్రం గారు, జు.రామచంద్రుడు, పుర్ణరావు, శివప్రకాష్, నగేష్, సాధిక్, ఎస్ రోశమ్మ, జి సూర్య కుమారి పాల్గొన్నారు

# బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన గాంధీనాయక్

**లక్ష్మీదేవిపల్లి, జూలై 2 - ప్రభాతవార్త:**



భారతీయ జనతాపార్టీ తెలంగాణ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ హైదరాబాద్లోని ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.




# పేద విద్యార్థినికి ఉన్నత చదువుల కోసం...

## - మాచినపల్లి రాము జ్ఞాపకార్థంగా ఆర్థిక సహాయం...

**పాల్వంచం టౌన్, జూలై 2 - ప్రభాతవార్త:**



సిపిఐ పాల్వంచ పట్టణ కార్యదర్శి, ఎనిమిదో వార్డు మాజీ కౌన్సిలర్ అడుసుమల్లి సాయిబాబు సహకారంతో పెద్దమ్మ గుడి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ చెరుకూరి శేఖర్ బాబు చేతుల మీదుగా అదజేత...పాల్వంచ: ఉన్నత చదువులు పేద విద్యార్థులు దూరం కాకూడదన్న లక్షంతో ..సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు.. విద్యార్థుల చదువులకు అయ్యే ఖర్చులను వారి మిత్రుడు మాచినపల్లి రాము జ్ఞాపకార్ధంగా ఆర్థిక సహాయం అందజేయడం అభినందనీయమని శేఖర్ బాబు అన్నారు. బుధవారం .స్థానిక పట్టణ పరిధిలోని రాంనగర్ ప్రాంతానికి చెందిన బై సైదాబీ కుమార్తె బై సమీరా బాసర ట్రిపుల్ ఐఐ టీ లో. మూడవ సంవత్సరం చదువుకుంటుంది ఆమె పేద విద్యార్థి కావడంతో చదువులకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిసి చెరుకూరి శేఖర్ బాబు చేతుల మీదుగా విద్యార్థి.బై. సమీరా తల్లి గారికి పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా శేఖర్ బాబు మాట్లాడుతూ అడుసుమల్లి సాయిబాబు అనేకమంది పేద విద్యార్థులకు సాయం చేయడం గొప్ప విషయంనీ అన్నారు. పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడకూడదని నాలుగు సంవత్సరాలకుగాను ప్రతి సంవత్సరం పదివేల రూపాయలు సహాయం అందజేయడం చాలా సంతోషకర అన్నారు. ఈ సందర్భంగా సాయిబాబును ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా సాయిబాబా ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ.మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణ చంద్రరావు శనగరపు శ్రీనివాస్ రావు. కొంగర అప్పారావు దాసరి శంకరన్న.వనపర్ల. జకరయ్య. రామడుగు రామాచారి. ద నగాలి పద్మ, భాను, దాసరి లక్ష్మీ, సైదాబి. హాసనా బి తదితరులు పాల్గొన్నారు.

# 5 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉండే అందుకే బయోమెట్రిక్ ఏర్పాటు

## - మండల ప్రజలకు మరింత చేరువలో అధికారులు

**చంద్రుగొండ ప్రభాతవార్త:**



మండలంలో ప్రజలకు అధికారులు సమయ పాలన పాటించే విధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్ ఏర్పాటు చేస్తున్నారు అందులోని భాగంగానే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఎంపీడీవో కార్యాలయంలో వివిధ పనుల కోసం అధికారుల రాకకు ఎదురుచూస్తున్న మండల ప్రజలకు కమిషనర్ ఆఫ్ పంచాయతీరాజ్ ఆదేశాల మేరకు ఎంపీడీవో కార్యాలయంలో బయోమెట్రిక్ సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చింది అందులో భాగంగానే కమిషనర్ ఆఫ్ పంచాయతీరాజ్ జడ్పి సిఓ ఆధ్వర్యంలో బుధవారం చంద్రుగొండ స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బయోమెట్రిక్ ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా ఎంపీడీవో అశోక్ మాట్లాడుతూ మండల ప్రజలకు మరింత చేరువలో ఉండేందుకు పంచాయతీరాజ్ అమలు చేస్తున్న బయోమెట్రిక్ వల్ల కార్యాలయానికి ఉదయం 9 గంటల ముప్పై నిమిషాలకు అటెండర్లు వస్తారు. 10 గంటల 30 నిమిషాలకు అధికారులు హాజరు అయి ఫింగర్ ప్రింట్ తో పాటు ఫేస్ స్కానింగ్ అవుతుంది సాయంత్రం ఐదు గంటల తర్వాతనే మరలా ఫింగర్ ప్రింట్ తో పాటు ఫేస్ స్కాన్ చేసిన తర్వాత నే కార్యాలయం ముయునున్నట్లు తెలిపారు.

## జోగ్గూడెం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా జర్పల రాజేష్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నిక

**- అభినందించిన నాయకులు, కార్యకర్తలు**

**కామేపల్లి, జూలై 2 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా యువ నాయ కుడు జర్పల రాజేష్ నాయక్ ఏకగ్రీవంగా బుధవారం ఎన్నిక య్యారు. పార్టీ గ్రామ శాఖ అ ధ్యక్షుడు హట్కర్ శంకర్ నా యక్ ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ జర్పల లక్ష్మణ్ నాయక్ ,ఫుల్ సింగ్ నాయక్, ఇస్లావత్ సామ్య నాయక్, భూక్య లక్ష్మణ్ నాయక్, జర్పల రవీందర్ సార థ్యంలో పార్టీ శ్రేణులు సమావే శమై ఉపాధ్యక్షుడిగా రాజేష్ నాయక్ ను ఎన్నుకోవడం జరి గింది. ఈ కార్యక్రమంలో మాలో త్ బావుసింగ్, జాను, గ్రామ పె ద్దలు



పాల్గొని రాజేష్ నాయక్ ను అభినందించారు. ఈ సంద ర్భంగా రాజేష్ నాయక్ మాట్లా డుతూ తనను ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినం దుకు పార్టీ శ్రేణులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉపా ధ్యక్ష పదవికి వన్నెతెస్తానని, పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

## ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గే సభకు తరలిరావాలి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్ర ప్రకాష్**

**కారేపల్లి జూన్ 2 ప్రభాతవార్త :**

జులై 4వ తేదీన హైదరాబాదులో ఎల్బీనగర్ స్టేడియంలో నిర్వహించే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే బహిరంగ సభకు కాంగ్రెస్ నాయకులు తరలిరావాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ పిలుపునిచ్చారు. కారేపల్లి లో బుధవారం మాట్లాడుతూ సింగరేణి మండలంలో గ్రామ కమిటీల అధ్యక్షులు మండల కమిటీ నాయకులు సీనియర్ కాంగ్రెస్ నేతలు బహిరంగ సభకు రావాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి గ్రామ మండల కమిటీ సభ్యులచే ప్రత్యేక సమీక్ష నిర్వహిస్తారన్నారు. బహిరంగ సభకు వెళ్లేందుకు ప్రత్యేకంగా బస్సు సౌకర్యం ఉంటుందని సభను విజయవంతం చేసేందుకు పార్టీ బాధ్యులు కార్యకర్తలు తరలిరావాలని కోరారు.

## డ్రైనేజీ ప్రాంతాన్ని పరిశీలించిన మండల అధికారులు

**కారేపల్లి జూన్ 2 ప్రభాతవార్త :**

సింగరేణి మండలం మాదారం గ్రామంలో రైస్ మిల్లు సమీపంలో గల డ్రైనేజీ వద్ద వరద నీరు ప్రాంతాన్ని బుధవారం మండల స్పెషల్ అధికారి నవీన్ బాబు ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ లు పరిశీలించారు. వర్షాకాలంలో రహదారిపై వచ్చే వరద నీరు వల్ల ఈ ప్రాంతంలో నాలుగు గృహాల్లో వరద నీరు చేరుకొని ఇబ్బందులు పడుతున్న సమాచారాన్ని తెలుసుకున్న అధికారులు నీటి పోయే మార్గం కోసం పరిశీలించారు. ప్రధానంగా వరద నీరు బయటకు వెళ్లే విధంగా 15 లక్షల రూపాయల వ్యయంతో పైప్లైన్ ఏర్పాటుచేసి నీరును తొలగించేందుకు ప్రతిపాదనలు సూచించారు. ఎంపీడీవో సురేందర్ మాట్లాడుతూ డ్రైవింగ్



సమీపంలో రెండు ఇళ్లకు వెళ్లే రహదారి మార్గంలో పైప్ లైన్ ఏర్పాటు చేయడంతో పాటు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు మరో ప్రతిపాదన ఉందన్నారు. ఈ విషయమై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డ్రైనేజీ విషయమై అడిషనల్ కలెక్టర్కు మండల ప్రత్యేక అధికారి ద్వారా సమాచారం తెలియజేశామన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత శాశ్వత ప్రాతిపదికపై చర్యలు తీసుకుంటామన్నారు.

## పాత్రికేయునికి పితృ వియోగం

**- నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి**

**కారేపల్లి జులై 2ప్రభాతవార్త:**

కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామ నివాసి, పాత్రికేయులు తేళ్ల శ్రీనివాసరావు , పోలీస్ కానిస్టేబుల్ టీ వీ నాగేశ్వరరావు తండ్రి, తేళ్ల వెంకటేశ్వర్లు బుధవారం ఉదయం అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు గేట్ కారేపల్లి వెళ్లి, వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి పూలతో నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల్ని పరామర్శించి, ఓదార్చి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, మండల సీనియర్



పాత్రికేయులు కొండపల్లి వెంకటేశ్వర్లు, జంగా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి తహసీల్దార్ బదిలీ

**కారేపల్లి జూలై 2 ప్రభాతవార్త :**

సింగరేణి తహసీల్దార్ ఎస్. సంపత్ కుమార్ బదిలీ అయ్యారు. 2024 ఫిబ్రవరి 17న కూసుమంచి నుండి, కారేపల్లి బదిలీపై వచ్చిన ఆయన 16 నెలలపాటు కారేపల్లి లో తహసీల్దార్ గా విధులు నిర్వహించారు. గతంలో ఎన్నికల బదిలీలు జరగగా, రెవెన్యూ అధికారులు తమను సొంత జిల్లాలకు బదిలీ చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. అందులో భాగంగానే తహసీల్దార్ సంపత్ కుమార్ ను



ఆయన సొంత జిల్లా మహబూబాబాద్ కు బదిలీ చేస్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ప్రస్తుతం డిప్యూటీ తహసిల్దార్ కృష్ణయ్య ఇన్చార్జి తహసిల్దారుగా విధులు నిర్వహిస్తారని తెలిపారు.

## వరద నష్ట నివారణకు మండల స్థాయి అధికారుల సమీక్షా సమావేశం

**పినపాక ప్రభాత వార్త, జూలై 2:**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గోదావరి వరదలు, స్థానిక వాగుల వలన ముంపునకు గురై ప్రాంతాలలో శాఖల వారీగా తీసుకోవలసిన ముందస్తు చర్యలపై మండల కేంద్రంలో గల ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ సునీల్ అధ్యక్షతన బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అన్నీ శాఖల మండల స్థాయి అధికారులు పంచాయతీ కార్యదర్శులు హాజరయ్యారు. సమావేశంలో ఎంపీడీఓ సునీల్ కుమార్, ఇంచార్జ్ తహశీల్దార్ గోపాల కృష్ణ, ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు, ఎంపీవో వెంకటేశ్వరరావులు మాట్లాడారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గోదావరి, పెద్ద వాగు ముంపు ప్రాంతాల గ్రామాలలోని ప్రజలు భద్రత విషయంలో కట్టుదిట్టమైన చర్యలను చేపట్టాలని, వరదలు పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు మండల కేంద్రంలోని కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని, లోతట్టు, ముంపు ప్రాంత నిర్వాసితులకు పునరావాస కేంద్రాల ఏర్పాటు, వారికి అవసరమైన భోజన వసతులు సిద్ధం చేసుకోవాలని సమావేశంలో సూచించారు. ముంపు ప్రాంతాల్లో హెల్త్ క్యాంపు ల నిర్వాహణ, శానిటేషన్, తాగునీరు విద్యుత్, సౌకర్యాలు కల్పన, ప్రత్యమ్నాయ ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ముంపు ప్రాంతాల బాధ్యులైనా అధికారులు ఆయా గ్రామాల్లోనే బస చేయాలని, అక్కడి సమస్యలు, ఇబ్బందులపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లకు సమాచారం ఇచ్చేందుకు సిద్ధంగా వుండాలన్నారు. ఉదాసీనంగా వ్యవహరించే, అధికారుల పట్ల చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమం లో అన్ని శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.




## మధిర రూరల్ సిఐ మధు బదిలీ

**మధిర జూలై 2 ప్రభాతవార్త :**



మధిర సీఐగా బాధ్యతలు నిర్వహిస్తున్న దొంగరి మధు బదిలీ అయ్యారు. బుధవారం మల్టీ జోన్ వన్ పరిధిలో పలువురు సీఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. మధిర రూరల్ సిఐ గా ఉన్న మధు మల్టీ జోన్ వన్ ఐజిపి కార్యాలయానికి, తాండూరు సిఐగా పనిచేస్తున్న కన్నం కుమారస్వామి మధిర రూరల్ సిఐ గా రానున్నారు. 14 నెలలు గా సీఐగా విధులు నిర్వహిస్తున్న మధు స్థానికంగా అడ్డు రాజకీయ పార్టీలతో ప్రజలతో సమన్వయాన్ని కొనసాగిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతమైన పాత్ర నిర్వహించారు. ఇటీవలే మధిర పట్టణ పోలీస్ స్టేషన్ అప్గ్రేడ్ చేసి ఎస్ హెచ్ ఓ సిఐ ని నియమించడం తెలిసిందే. మధు బదిలీ వెనక రాజకీయ నాయకుల ఆధిపత్య ధోరణి కారణంగా కొంతకాలం క్రితమే ఈయన బదిలీ అవుతారన్న చర్చ కొనసాగింది. ఈ సమస్యకు తాత్కాలికంగా ఉపశమనం కలిగినా ప్రస్తుతం బదిలీ వేటు పడిందని సమాచారం.

## నేటి మంత్రుల పర్యటన వాయిదా

**మధిర జూలై 2 ప్రభాతవార్త :**

మధిర మండల పరిధిలో నీ వంగవీడు గ్రామంలో గురువారం జరగవలసి ఉన్న జవహర్ లిఫ్ట్ స్కీం ప్రారంభోత్సవ కార్యక్రమం వాయిదా పడినట్లు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క 600 కోట్ల రూపాయలతో ఈ ప్రాజెక్ట్ పనులను భూమి పూజ చేసి ప్రారంభించడం తో పాటు ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ రఘురాం రెడ్డి హాజరు కావలసి ఉంది. వాతావరణ పరిస్థితులతో పాటు హైదరాబాదులో ముఖ్యమైన ప్రత్యేక కార్యక్రమాలు ఉన్న నేపథ్యంలో ఈ కార్యక్రమాల భూమి పూజలను వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## ప్రతికార్యకర్త సైనికునిలా పనిచేయాలి

**- సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :**

ప్రతిఒక్క కార్యకర్త పార్టీ బలోపేతం కోసం సైనికునిలా పనిచేయాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన బుధవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతిగ్రామంలో పార్టీ నూతనకమిటీల, యూత్, విద్యార్థి, మహిళా సంఘాల సమావేశాలు నిర్వహించాలన్నారు. ప్రతిఒక్కరు పార్టీ అభివృద్ధి కోసం కృషిచేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయాలన్నారు. గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో పినపాక నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, మండల, పట్టణ కార్యదర్శులు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, సర్వర్, సోందె కుటుంబరావు, సమ్మక్క, నిర్మల, దశరథం, తోట రమేష్, ఎస్కే నాయుడు, ఎడారి రమేష్, వేర్పుల నరేష్, పులిగిల్ల రమేష్, రాములు, సీతారాములు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, లక్ష్మయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



# మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కనిపించని పరిశుభ్రత.!

**-ప్రజా పరిషత్ కార్యాలయంలో పేరుకుపోతున్న చెత్త, చెదారం.!**
**-పరిషత్ భవనాల గోడల మధ్య పెరిగి పెద్దవవుతున్న ఊడల మర్రి చెట్లు..**
**-కుర్చీలలో కూర్చొని చరవాణిలకే పరిమితమౌతున్న అటెండర్లు, చోద్యం చూస్తున్న అధికారులు**



**తిరుమలాయపాలెం, జూలై 02 (ప్రభాత వార్త) :** మండల స్థాయి అధికారులు,ప్రజాప్రతినిధులతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకా లఅవసరం కోసం మండ లకేంద్రంలో ఉన్న మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయానికి నిత్యం వందల సంఖ్యలో ప్రజలు వచ్చి వెళ్తుంటారు. అలాంటి ప్రజా పరిషత్ కార్యాలయం ఎంతో పరిశుభ్రంగా ఉంచి గ్రామపంచాయతీ కార్యాలయాలకు ఆదర్శంగా నిలవాలి. కానీ తిరుమలయపాలెం మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయం మాత్రం అంతా అపరిశుభ్రంతో దుమ్ము, ధూళితో దర్శనమిస్తుంది. కార్యాలయంలో ఎంపీడీవో పర్యవేక్షణ లేకపోవడంతో, కిందిస్థాయి సిబ్బంది ఎవరికివారే యమునా తీరులాగా ప్రవర్తిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నలుగురు అటెండర్ లు ఉన్నా, కార్యాలయాన్ని పట్టించుకునే నాథుడే లేడు. బంధువుల ఇండ్లకు వచ్చినట్టుగా విధులకు వచ్చి కుర్చీలకే పరిమితమై చర వాణిలో మునిగిపోతున్నారు. ప్రభుత్వం ప్రజాధనాన్ని అధికారులకు, సిబ్బందికి వేలల్లో జీతాలు అందిస్తుంటే ప్రభుత్వ కార్యాలయాలు మాత్రం అపరిశుభ్రతతో దర్శనమిస్తున్నాయి.



**-అభివృద్ధి లక్ష్యంగా ఐదున్నర కోట్ల నిధులతో ప్రజా పరిషత్ కార్యాలయం నిర్మాణం.!**

మండల కేంద్రం అభివృద్దే లక్ష్యంగా, ఆనాడు అధికారంలో ఉన్న అప్పటి టీఆర్ఎస్ పార్టీలో మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరావు కృషితో 2014 2015 సంవత్సరంలో ఇప్పుడున్న మండల ప్రజా పరిషత్ పంచాయతీ కార్యాలయానికి నాలుగున్నర కోట్ల నిధులు మంజూరు చేశారు. ఫర్నీచర్ ఇతర వస్తువుల కొరకు అదనంగా మరో కోటి రూపాయలు నిధులు మంజూరు చేసి, సుమారు ఐదున్నర, 5.5 కోట్ల నిధులతో మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని నిర్మిస్తే, కనీసం దానిని పరిశుభ్రంగా ఉంచుదామనే ఆలోచన కూడా సంబంధిత అధికారులకు లేదు. ఎంత బలమైన కట్టడాలను సైతం కూల్చగలిగే ఊడల మర్రిచెట్టు భవనంపై కళ్ళముందే మొలిచి మొక్కై పెద్ద వృక్షం లాగా ఏర్పడుతుంటే, ఏ ఒక్క అధికారికి, టెండర్లకు అది కనిపించడం లేదు. అలాగే ఇంకా కొన్ని నెలలు అయిత భవనాన్ని పెచ్చులుగా బ్రెలు బారే అవకాశం ఉంది.

**-నలుగురిలో ఒకరిని రాత్రి గేటు వాచ్మెన్ నియమించాలి.!**

తిరుమలాయపాలెం మండలంలో గురువారం జరిగే వారపు సంత రోజు అసాంఘిక కార్యక్రమాలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం అడ్డగా మారుతుందని, మండల పరిధిలోని కొందరు మాజీ ప్రజా ప్రతినిధులు తెలుపుతున్నారు. ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉన్న నలుగురు అటెండర్ లలో ఒకరిని రాత్రి సమయంలో గేటు వాచ్మెన్ గా నియమించి, అవసరంలేని అటెండర్లను పలు శాఖలలో నియమించి, సంబంధిత అధికారులు వెంటనే కార్యాలయాన్ని శుభ్రపరచాలని పలువురు మాజీ ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.




# నేత్రపర్వంగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం బుధవారం నేత్రపర్వంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందె లో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా దేవస్థాన ప్రధానార్చకుడు కోటి రామస్వరూప్ ఆచార్యులు.. శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



# ఏవీ... రక్షణ వలయాలు...

**- ప్రజల ప్రాణాలతో.. చెలగాటమాడుతున్న వ్యాపార సముదాయాలు...**





**చుంచుపల్లి, జూలై 2 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లాకేంద్రంగా కొత్తగూడెం ఏర్పాటు అయిన నాటినుండి జిల్లాలో అభివృద్ధిలో ముందు ఉన్నటువంటి చుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీలో జాతీయ రహదారి ఇరువైపులా వ్యాపార సంస్థలు ఏర్పడ్డాయి. లక్షలరూపాయల వ్యాపారం చేసి లక్షల రూపాయలు ఆర్జించే వ్యాపార సంస్థల యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతుంది. వారి యొక్క వ్యాపార సంస్థలకు నిత్యం వందలాది మంది ప్రజలు కొనుగోలుకు వచ్చిపోతుంటారు. అటువంటి షాపింగ్ మాల్స్, షాపింగ్ కాంప్లెక్స్ కోసం వాటి ముందు ఫుట్ పాత్ లపైసొంతంగాఏర్పాటుచేసుకున్నటువంటి ట్రాన్స్ ఫార్మర్లకు రక్షణ వలయాలు ఏర్పాటు చేయక పోగా వాటిని సైతం జ్యూస్ పాయింట్లకు, పాన్ షాపులకు, ఇతర చిన్న చిన్న బజ్జీల బండ్లకు టీ షాపులకు కిరాయిలకు ఇచ్చి వాటికి సైతం కిరాయి వసూలు చేస్తున్నారు. ఇవన్నీ చూస్తూ కూడా ఇటు విద్యుత్ అధికారులు కానీ, అటుపంచాయితీవారు సైతం అటువైపు చూడకుండా ఉండడం పలు అనుమానాలకు తావిస్తుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు .అసలే వర్షాకాలం అందులో వర్షాలు ఎడతెరిపి లేకుండాకురుస్తున్నాయి. అందరూ గుంపులు గుంపులుగా చేరుకునే ప్రాంతాలు కాబట్టి ఈ సమయంలో ఏదైనా విద్యుత్ ప్రమాదం జరిగితే ఊహించడానికి సైతం ప్రజలు భయపడుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు, పంచాయతీ అధికారులు దృష్టి సారించి జరగబోవు ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.



# కామేపల్లి లో విస్తారంగా వర్షం

**-జిల్లాలోనే అత్యధిక వర్షపాతం 62.6 మి.మీ ఇక్కడ నమోదు**
**-చెరువులు,కుంటలలోకి వచ్చిన కొత్తనీరు**
**-కామేపల్లి అంగడి రేవుకు జలకళ**

**కామేపల్లి, జూలై 2 ప్రభాత వార్త :**



కామేపల్లి మండలంలో బుధవారం కూడా విస్తారంగా వర్షం కురిసింది.గత రెండు రోజుల నుండి వర్షం కురవడంతో రైతన్నలు,వ్యవసాయ కూలీలు హర్షం వ్యక్తం చేశారు.62.6 మి. మీ వర్షపాతం ఇక్కడ నమోద యింది.జిల్లాలోనే అత్యధిక వర్షపాతం కామేపల్లిలో నమో దయింది.ఈ వర్షం పత్తి, పెసర, కంది తోపాటు వరి నారుమళ్ళ కు ఎంతగానో ఉపయోగపడ నుంది.వర్షం వలన మండల పరిధిలోని గ్రామాల్లో వాగులు, వంకలు,చెరువులు,కుంటల్లోకి కొత్తనీరు వచ్చి చేరడం జరిగిం ది.కామేపల్లి అంగడి రేవు వా గు నీటితో నిండి జలకళను సంతరించుకుంది.కాగా వర్షం వలన పల్లెల్లో రహదారులు బురదమయమయ్యాయి.పారిశుధ్యం లోపించింది.పారిశు ధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులు,సిబ్బందిని ప్రజలు కోరుతున్నారు.

# వరద నీట మునిగిన ఇండ్లు

**-వర్షాలు పడితే ఇదే దుస్థితి**
**-అస్తవ్యస్తంగా మారిన రహదారి**
**-రోడ్డుపై కొచ్చిన రాంపులు పంచాయితీ పట్టించుకోదా!**
**-శాశ్వత పరిష్కారం కోసం బాధిత కుటుంబాలు నిరీక్షణ**

**కారేపల్లి జూలై 2 ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే వరదనీటిలో నాలుగు గృహాలు మునిగిపోవాల్సిందే. సంవత్సరాలు తరబడి ఇబ్బందులు పడుతున్న గ్రామపంచాయతీ మండల అధికారులు పట్టించుకోకపోవడం తో వరద నీటి సమస్య మరింత జటిలంగా మారింది. ఇటీవల ఈ ప్రాంతానికి సంబంధిత ఈ ఈ సందర్శించి పరిశీలించిన ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విచారకరం. ఇలా ఉంటే ప్రధాన రహదారి మార్గంలో రహదారుల పైకి ఇండ్ల యజమానులు రాంపులు కట్టడం ప్రధాన సమస్యగా మారింది. రహదారుల పర్యవేక్షణ గ్రామపంచాయతీ పట్టించుకోకపోవడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఇది చెరువు కాదు మాదారం ప్రధాన రహదారి మార్గంలో భారీ వర్షానికి రహదారిపై నుంచి పోయిన వరద నీరు. రహదారుల నిర్మాణం చేసినప్పుడు అస్తవ్యస్తంగా డ్రైనేజీలో నిర్మాణం చేపట్టడంతో స్వల్ప వర్షం వచ్చిన వరద నీటితో రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. . సింగరేణి మండలం మాదారం గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మాదారం గ్రామంలో ప్రధాన రహదారి ప్రక్కనే రెండు ఇళ్లలో భారీగా వరద నీరు ప్రవేశించింది. ఈ వరద నీరు ఎటు వెళ్లే మార్గం లేక రహదారిపైనే మూడు అడుగుల లోతు నీళ్లు నిలిచాయి. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం మాదారం గ్రామంలో ప్రధాన రహదారి మార్గము నందు రైస్ మిల్లు సమీపంలో భారీ వరద నీరు నిండుకోవడంతో రహదారిపైనే మూడు అడుగులకు పైగా వరద నీరు చేరుకుంది . అదేవిధంగా రహదారి ప్రక్క గల గృహ యజమానులు రాంపుల్లాగా రోడ్లమీద నిర్మాణాలు చేపట్టటం ప్రధాన సమస్యల మారింది. దీంతో వాహనాలకు వరద నీరు పోవటానికి మార్గం లేకుండా పోతుంది. ఇది ఇలా ఉంటే వరద ప్రభావంతో డ్రైనేజ్ ప్రక్కనే గల తాటి ఎర్రమ్మ ఇంట్లో మూడు అడుగులకు పైగా వరద నీరు నిండుకోవడంతో ఇల్లు పూర్తిగా జలసంద్రమైంది. ఇటీవల పంచాయతీ సిబ్బంది తాత్కాలికంగా విద్యుత్ మోటార్ తో వరద నీరు తొలగించే ప్రక్రియ చేపట్టారు. అయితే విద్యుత్తు లేకపోతే నీరు తొలగించే అవకాశం లేదు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మార్గంలో స్వల్ప వర్షం కురిసిన రహదారిపైనే నీరు ఉంటుంది. అయితే గతంలో రహదారి నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ ఏర్పాటు లోపభూయిష్టంగా ఉండటంతో మురికి నీరు సైతం దిగువ ప్రాంతాల్లో నిలవ ఉంటుంది. ఇదే రహదారి మార్గంలో రెండు ప్రాంతాల్లో వరద నీరు రహదారిపై ఉండటంతో స్థానిక ప్రజలు వర్షం వస్తే నానా ఇబ్బందులు పడటం పరిపాటయింది. గ్రామ పంచాయతీ తాత్కాలిక పనులు చేపట్టకుండా శాశ్వతంగా వరద నీరు దిగువ ప్రాంతానికి వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.





# ప్రతి నాయకునికి క్రమశిక్షణ ముఖ్యం

-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

-ఖర్గే పర్యటన విజయవంతం పై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం



ప్రభాతవార్త/ఖమ్మం : రాజకీయాల్లో ఉండాలనుకున్న ప్రతి నాయకునికి, ప్రతి కార్యకర్త కు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన పట్టణ,మండల,గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన విజయవంతం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చార్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ..... ఏ స్థాయి నాయకుడైన ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ రానున్నారని తెలియజేశారు.ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి అధ్యక్షుల వరకూ ఒకరికి ఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై భీమ్, జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే పార్టీలో కొత్తగా కార్యవర్గ కమిటీలను కూడా నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని , కోరారు . అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ లపై బీర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరో మారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి, టీపీసీసీ మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ లు ప్రసంగించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి. క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్,మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి,నగర ఓబీసీ, ఐ యన్ టి యు సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్, జిల్లా లోని అన్ని మండలాల నుండి విచ్చేసిన బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.




## ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వరంగల్ ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

ఖమ్మం, జూలై 02, ప్రభాత వార్త : ఉపాధి సంబంధిత ప్రోత్సాహక (ఈ.ఎల్.ఐ.) పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 99 వేల 446 కోట్ల ఆర్థిక వ్యయంతో 2 ఏండ్ల వ్యవధిలో 3.5 కోట్లకు పైగా ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకాన్ని ఆమోదించిందని, ఇందులో కోటి 92 లక్షల మంది తొలిసారిగా ఉద్యోగంలో ప్రవేశించే లబ్ధిదారులు ఉంటారని అన్నారు. ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకంలో తొలిసారి ఉద్యోగంలోకి వచ్చేవారికి ప్రోత్సాహకం, యజమానులకు మద్దతు రెండు భాగాలు ఉంటాయని అన్నారు. తయారీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ పథకం అమలు చేస్తామని అన్నారు. ఈ పథకం ప్రయోజనాలు 2025 ఆగస్టు 1 నుంచి 2027 జూలై 31 మధ్య సృష్టించబడిన ఉద్యోగాలకు వర్తిస్తాయని అన్నారు. వ్యవస్థీకృత రంగాలలో కొత్తగా ఉద్యోగం లోకి వచ్చే వారికి ఒక నెల జీతం (గరిష్టంగా 15 వేల రూపాయల) రెండు విడతలుగా బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, మొదటి విడత 6 నెలల సేవా అనంతరం, రెండవ విడత 12 నెలల సేవ, ఆర్థిక సాక్షరత కార్యక్రమం పూర్తి చేసిన తర్వాత అందిస్తామని, నెలకు లక్ష రూపాయల లోపు జీతం ఉన్నవారికి ఈ పథకం అమలు అవుతుందని, కోటి 92 లక్షల మంది లబ్ధిదారులకు ఈ పథకం అమలు చేస్తామని అన్నారు.యజమానులకు మద్దతు క్రింద అన్ని రంగాలలో ఉద్యోగాల సృష్టికి ప్రోత్సాహకాలు అందిస్తామని, ముఖ్యంగా తయారీ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రతి కొత్త ఉద్యోగికి యజమానులకు నెలకు 3000 రూపాయల ప్రోత్సాహం రెండు సంవత్సరాల పాటు అందిస్తామని, తయారీ రంగానికి ఈ ప్రోత్సాహకాలు మూడు, నాలుగు సంవత్సరాలకు పొడిగించబడతాయని అన్నారు. 50 మందికి తక్కువ ఉద్యోగులు ఉన్న సంస్థలు కనీసం 2 కొత్త ఉద్యోగులను, 50 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు ఉన్న సంస్థలు కనీసం 5 మంది కొత్త ఉద్యోగుల నియమించి ఆరు నెలల పాటు నిరంతర సేవ చేస్తే ఈ పథకం అమలుకు అర్హులు అవుతారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి సంబంధిత ప్రోత్సాహక పథకం అర్హులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని మరింత సమాచారం కోసం వరంగల్ పిఎఫ్ కార్యాలయాన్ని సంప్రదించాలని వరంగల్ ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ వై.డి. శ్రీనివాస్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

-రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల



రఘునాథపాలెం జూలై 2 ప్రభాతవా ర్త: నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. బుధవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరి ంగ్ చేయా లని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసె లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయాలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ. దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్ కాంగ్రెస్ మండల నాయకులు దీపిక నాయక్ కోటేరు వెంకట్రెడ్డి మారం కర్ణాకర్ గ్రామ శాఖ అధ్యక్షులు జొన్న బోయిన పాపయ్య పార్టీ నాయకులు ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధునితో నా ప్రయాణం పోస్టర్ ను ఆవిష్కరించిన కవిత

ఖమ్మం జూలై 2, ప్రభాత వార్త: బుద్ధునితో నా ప్రయాణం పోస్టర్ ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవిష్కరించిన ఆవిష్కరించారు. బుద్ధునితో నా ప్రయాణం అనే అంబేద్కర్ నాటిక జూలై 14 సోమవారం సాయంత్రం 6:00 గంటలకు భక్త రామదాసు కళాక్షేత్రం ఖమ్మంలో జరిగే ఈ నాటిక ను విజయవంతం చేయాలని నిర్వాహకులు ఎన్ 7 స్టూడియో అధినేత జానీ నందిగామ రాజ్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు. 14న జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ అడిగితే అక్రమ అరెస్టులా?

పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి మస్తాన్



ఖమ్మం విద్యా విభాగం జూలై 2, ప్రభాత వార్త: ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఇచ్చిన 72 గంటల కాలేజీల బంద్ మొదటిరోజు జిల్లా వ్యాప్తంగా విజయవంతమైంది. విద్యార్థులు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదుట విద్యార్థులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు విద్యార్థి సంఘం నాయకులను అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి విద్యార్థులు ఆకలి కేకలు, ఆర్తనాదాలు వినాలని హితవు పలికారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని అణిచి వేస్తామనుకుంటే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. ఈ విద్యా సంవత్సరానికి కాలేజ్ అకౌంట్లో రియంబర్స్మెంట్ వేస్తామని ముందే డబ్బులు కట్టించుకుంటున్నారని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు. ఉదయ్ కిరణ్అజయ్ సందీప్ అనిల్ గోపి పాల్గొన్నారు.

## వరదల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసరమైతే డయల్ 100 కు సమాచారం ఇవ్వండి**

**- సిఐ వెంకటేశ్వరరావు**



**పినపాక ప్రభాతవార్త జూలై 2:**

గత కొద్దిరోజుల నుంచి ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వల్ల వాగులు, వంకలు, చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు సూచించారు. పౌరులు సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు, గోదావరి అంచు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేశారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24 7 అందుబాటులో ఉండే విధంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆధ్వర్యంలో డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని ఆయన కోరారు. ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.




## మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తికి బ్రేక్

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ఓసీ క్వారీలోకి వర్షపు నీరు చేరడంతో బుధవారం కోల్ ప్రొడక్షన్‌కు, ఓబీ వెలికితీతకు పూర్తిగా బ్రేక్‌పడింది. అంతర్గత రోడ్లన్ని బరదమయం కావడంతో యంత్రాలన్ని ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో బొగ్గు ఉత్పత్తితోపాటు, ఓబీ వెలికితీతకు అంతరాయం ఏర్పడింది. దీంతో ఏరియా అధికారులు ఓసీ క్వారీలోకి చేరిన నీటిని మోటార్ల ద్వారా ఎప్పటికప్పుడు బయటకు పంపుతున్నారు. వర్షం వల్ల కోల్ ప్రొడక్షన్ జరగకపోవడంతో నిల్వ ఉన్న బొగ్గును ట్రాన్స్‌పోర్టు చేసినట్లు ఏరియా అధికారులు తెలిపారు.



## మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

**- మణుగూరు మున్సిపల్ కమిషనర్‌కు సీఐటీయూ వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :**



మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ మణుగూరు మండల సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఈ నెల 9న తలపెట్టిన దేశవాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. మున్సిపల్ కమిషనర్‌కు పలు డిమాండ్లతో కూడిన సమ్మెనోటీసు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు, కొడిశాల రాములు, పల్లపు రామేశ్వరరావు, ఎన్.నాగేశ్వరరావు, సారిక తదితరులు పాల్గొన్నారు.

## పనిప్రదేశంలో రక్షణ ముఖ్యం

**- తప్పనిసరిగా రక్షణ పరికరాలు ధరించాలి**

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :**

ప్రతినిమిషం పనిప్రదేశంలో రక్షణచర్యలు ముఖ్యమని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియా ఎంవీటీసీ కార్యాలయంలో నిర్వహించిన ఈపీ ఆపరేటర్లు, హెవీడ్రైవర్ల సేఫ్టీ డవలప్‌మెంట్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ శిక్షణాతరగతుల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఉద్యోగి ఏమాత్రం ప్రమాదాలకు అవకాశం లేకుండా రక్షణ పరికరాలు తప్పనిసరిగా ధరించాలన్నారు. ప్రమాదమనేది ఎప్పుడు ఎక్కడ ఏరూపంలో వస్తుందో తెలియదు కాబట్టి ఎంతో అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత్త చర్యలు తప్పకుండా తీసుకోవాలన్నారు. మణుగూరు ఏరియాలో ప్రమాదాలకు ఏమాత్రం అవకాశం లేకుండా ఆయా గనులు, డిపార్టుమెంట్ల నందు రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఇవి ఎంతగానో సత్ఫలితాలను ఇస్తున్నాయన్నారు. ప్రతి ఉద్యోగి ప్రమాదాలను నివారించడంలో తమ పాత్ర పోషించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జీఎం(సేఫ్టీ) కార్పోరేట్ సీహెచ్.శ్రీనివాస్, కొత్తగూడెం జీఎం(సేఫ్టీ) తివారీ, ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ డి.వెంకటరామారావు, డీజీఎం విజయ్‌కుమార్, ఎంవీటీసీ మేనేజర్ జి.నాగేశ్వరరావు, ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, ఎండీ.షాబుద్దీన్, సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, ఎంవీటీసీ డిప్యూటీ మేనేజర్ రామకృష్ణ, సూపర్వైజర్లు, ఈపీ ఆపరేటర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.




## ఏజీఎం(ఐఈడీ) వెంకట్రావుకు సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :**



మణుగూరు ఏరియాలో ఏజీఎం(ఐఈడీ)గా పనిచేస్తున్న కె.వెంకట్రావు పదోన్నతిపై కొత్తగూడెం కార్పోరేట్ ఏరియాకు బదిలీగా వెళుతున్న సందర్భంగా ఏరియా టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు, బంగారి పవన్‌కుమార్, రమేష్, శ్రీనివాస్, ఇమ్రాన్, నరేష్‌కుమార్, వినయ్‌కుమార్, రాజేంద్రప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టేలా చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించిన ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు**



**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :**

సీజనల్ వ్యాధులను అరికట్టేలా రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఐద్వా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీతామహాలక్ష్మి, జ్యోతి అన్నారు. మణుగూరు ఏరియా ఆస్పత్రిని వారు బుధవారం సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. జిల్లాలో డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రభలుతున్నాయని, మెరుగైన వైద్యసేవలు అందించేలా ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవాలని, ఇందుకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు. ఆస్పత్రిలో ఐసీయూ, బ్లెడ్‌బ్యాంక్, దూరప్రాంతాలకు తరలించేందుకు అంబులెన్స్ సౌకర్యాలు లేవని వెంటనే ఏర్పాటుచేయాలని జిల్లా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల అధ్యక్షురాలు నిర్మల, పిట్టల నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం విజయవంతం చేయాలి

**- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్**



**కరకగూడెం, ప్రభాతవార్త:**

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ముఖ్య కార్యకర్తలకు, బూత్, గ్రామ కమిటీ అధ్యక్షులకు, మహిళలకు శుక్రవారం నాడు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య సూచనల మేరకు, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమ్మేళనం నిర్వహించనున్నారు. ఈ యొక్క భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే హాజరు కానున్నారు. కావున అందరూ పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలనికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ కోరారు.

## వర్షాకాలం నేపథ్యంలో వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :**



వర్షాకాలం నేపథ్యంలో వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడారు. వర్షాలు కురుస్తున్నందున డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వైరల్ జ్వరాలు ప్రభలే అవకాశముందన్నారు. పినపాక నియోజకవర్గంలోని డాక్టర్లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లతో సమన్వయం చేసుకుంటూ ప్రజలకు ఇబ్బంది లేకుండా వైద్యసేవలు అందజేయాలన్నారు. ప్రతిగ్రామంలో అవగాహన కార్యక్రమాలు, హెల్త్‌క్యాంప్‌లు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా దోమల నివారణ, నీటినిల్వల తొలగింపు, వ్యక్తిగత శుభ్రత వంటి అంశాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. వైద్యపరీక్షలకు సంబంధించిన రాపిడ్‌టెస్టింగ్ కిట్లతో పాటు మందులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. హెల్త్‌సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ అనుమానిత కేసులను వెంటనే గుర్తించి ఆస్పత్రులకు పంపాలన్నారు. ప్రతి గ్రామంలో జ్వరపీడితులను గుర్తించి వారికి అవసరమైన మందులు అందజేయాలని ఆయన అన్నారు. ప్రతిరోజు పీహెచ్‌సీ పరిధిలో వచ్చిన జ్వరం కేసుల రిపోర్టులను అత్యవసర కేసులను వెంటనే ఏరియా ఆస్పత్రికి పంపాలని ఆయన తెలిపారు.

## నిషేధిత మావోయిస్టులకు సహకరించవద్దు: సిఐ రవీందర్



**గుండాల జులై 2 ప్రభాతవార్త:**

ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలని నిషేధిత మావోయిస్టు పార్టీ సహకరించవద్దని సేవా మార్గాన్ని పెంపొందించుకొని అన్ని రంగాల్లో ముందు ఉండాలని గుండాల సీఐ ఎల్ రవీందర్ అన్నారు. ఈరోజు గుండాల మండలంలోని వెన్నెలబైలు, నర్సాపురం, చీమలగూడెం గ్రామాలలో గుండాల సీఐ రవీందర్, గుండాల యస్. ఐ. సైదా రవూఫ్, కొమరారం యస్.ఐ. నాగుల్ మీరా లు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ మాట్లాడుతూ మండలంలో ఎవరైన అనుమానితులుగా కొత్త వ్యక్తులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతా మన్నారు. నిషేధిత మావోయిస్టులకు సహాయ సహకారాలు అందించి కేసుల కు గురికావద్దని హెచ్చరించారు. మావోయిస్టులు కాలం చెల్లిన సిద్ధాంతాలను నమ్ముకుని తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని, జన జీవన స్రవంతిలో కలిస్తే పోలీస్ శాఖ నుంచి ఆపరేషన్ చేయూత ద్వారా ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని, తమ కుటుంబాలతో ఆనందంగా జీవించవచ్చని తెలిపారు. మావోయిస్టుల మాయమాటలు నమ్మి యువత నిండు జీవితాలను అర్ధంతర్ణ చేసు కోవద్దని పిలుపునిచ్చారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుని మావోయిస్టులు తమ ఊబిలోకి దించుతూ వారి స్వలాభం కోసం అమయాకులను బలికొంటున్నారన్నారు. నిరుద్యోగులకు పోలీస్ శాఖ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వెన్నెల బైలు గ్రామంలోని యువతకు గుండాల సి. ఐ. రవీందర్, కొమరారం ఎస్సై నాగుల్ మీరా వాలీబాల్ కిట్టును అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుండాల, కొమరారం పి. యస్. సిబ్బంది మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## గువ్వలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ తుళ్లూరు భారతమ్మ మృతి

**నేలకొండపల్లి, జులై 2 ప్రభాతవార్త :**



గువ్వలగూడెం గ్రామ మాజీ సర్పంచ్ తుళ్లూరు భారతమ్మ (73) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెలిసిన వెంటనే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నేలకొండపల్లి ఏఎంసి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ , నాగేశ్వరావు, వెంకటేశ్వరరావు, వేగినాటి లక్ష్మీనరసయ్య తదితరులు మృతురాలు భారతమ్మ భౌతిక కాయాన్ని సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.!

**- అవగాహన సదస్సులో ఎంపీడీవో ఎస్.కే సిలార్ సాహెబ్**

**తిరుమలాయపాలెం, జులై 02 (ప్రభాతవార్త) :**





వర్షాకాల సీజన్లో వచ్చే పకృతి విపత్తులను సీజనల్ వ్యాధులపై మండల స్థాయి అధికారులు, గ్రామస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో ఎస్. కే సిలార్ సాహెబ్ అన్నారు. గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో కురిసిన భారీ వర్షాలకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని రాకాసి తండా తోపాటు పలు గ్రామాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని, అలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులతో దమ్మాయిగూడెం రైతు వేదికలో అవగాహన సదస్సును నిర్వహించారు. మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులతో పాటు మల్టీపర్పస్ వర్కర్స్ ఆపదమిత్ర సభ్యులు తోపాటు హెల్త్ వర్కర్స్ ఆశా ఆశా వర్కర్లు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని, పకృతి విపత్తును ముందుగానే పసిగట్టి గ్రామాల్లో భారీ వర్షాలకు ప్రభావితం అయ్యే గ్రామాల ప్రజలను, అప్రమత్తం చేసి గ్రామాల్లో ఉన్న పశువులను, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, మల్టీపర్పస్ ఒక్కర్లు నిత్యం పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని, ప్రజలకు ఎలాంటి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో విష జ్వరాలు వ్యాపిస్తే వెంటనే పసిగట్టి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. భారీ వర్షాలు వచ్చినప్పుడు ఆకేరు వెంబడి ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలను కాపాడేందుకు ఎన్డీఆర్ బృందాలు చేరుకోక ముందే, గజ ఈతకాలను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. భారీ వరద విపత్తులు సంభవించినప్పుడు టోల్ ఫ్రీ నెంబర్ 1077 సంప్రదించాలని, మండల, గ్రామ స్థాయి అధికారులతో వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసి నిత్యం వాతావరణ సమాచారాన్ని గ్రూపులో చేరవేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, వైద్యాధికారిణులు వసుంధర, మహేంధర్ రెడ్డి, ఆర్.డబ్ల్యు.యస్. ఇంజనీర్ ఖలీల్, ఐసీడీఎస్ సూపర్ వైజర్స్, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ రామకృష్ణ, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామపంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

**- శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాంరెడ్డి గోపాల్ రెడ్డి, మల్లిబాబు యాదవ్**



**కామేపల్లి, జులై 2 ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర మ్మ ఇండ్లు మంజూరు అవుతా యని,ప్రస్తుతం మంజూరు కాని వారు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని,దశలవారీగా ఇండ్లతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన అభివృద్ధి సంక్షేమ పథకాలు మంజూరు అవుతా యని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య,తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యా దవ్,మండల కాంగ్రెస్ అధ్యక్షు లు గింజల నరసింహారెడ్డి అ న్నారు.బుధవారం కామేపల్లి మండలంలోని తాళ్ల గూడెం, మద్దిగూడెం,పాత లింగాల, రాయిగూడెం,బర్లగూడెం,గో విందాల,గరిడేపల్లి,పింజరమ డుగు,నెమలిపురి గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పను లకు శంకుస్థాపన చేశారు.అ నంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు వలన ఎంతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ ఉందని, గత ప్రభుత్వం ఏమి చేయలేక పోయినప్పటికీ, ప్రజలు ఎక్కడ మరిచిపోతారు అని భయంతో తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తుంద ని,దానికి దీటుగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సత్తా చూపాల్సి న అవసరం ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎండిఓ జి. రవీందర్,మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య,రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మలపా టి సత్యనారాయణ, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపి రెడ్డి,తోటకూరి శివయ్య, కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హను మంతరావు, మాజీ జెడ్పిటిసి మాలోత్ సరిరామ్ నాయక్ , మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్ నాయక్,మద్దినేని రమేష్ బా బు,దొడ్డ వేణు,మాలోత్ బావ్ సింగ్,నల్లమోతు వెంకట నరస య్య,గుగులోత్ చింటూ నాయక్,బొడ్డు లక్ష్మీనారాయణ ఆలోత్ మోహన్,గుగులోత్ రవి,పర్మిశెట్టి సాంబయ్య లకావత్ రాములు, బానోతు ధాన్య, ఆలెం రవి,కోల వెంకటేశ్వర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు,చల్ల మల్లయ్య, ధారా సుందర్రావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.







## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు

**- ఎస్సై సూర్య**

**ఇల్లందు టౌన్, జులై 2, ప్రభాతవార్త:**



బాల బాలికలను పనిలో పెట్టుకుంటే అలాంటి వారిపై చర్యలు తప్పవని ఇల్లందు సబ్ డివిజన్ ఆపరేషన్ ముస్కాన్ ఇంచార్జ్, ఎస్ఐ సూర్య హెచ్చరించారు. బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ జులై 1 నుండి జులై 30వ తేదీ వరకు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వీధి బాలలు, బాల కార్మికులను గుర్తించి వారిని విముక్తి చేస్తామన్నారు. చిన్నచితిక పనులు చేసే తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించలేక పనుల్లో పెడుతున్నారని తెలిపారు. అలాంటి వారిని గుర్తించి సాంఘిక సంక్షేమ హాస్టల్లో, గురుకుల పాఠశాలలో చేర్పించే అవకాశం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా బాల బాలికలను పనులలో పెట్టుకొని వెట్టిచాకిరి చేయిస్తే కేసులు నమోదు చేసి, జరిమానా విధిస్తారన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఈ టీంలో చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, లేబర్ అధికారులు ఉంటారన్నారు.

## కూతురు ఐలయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనుకయ్య

**ఇల్లందు, అర్బన్, జులై 2 ప్రభాతవార్త:**



సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కాంట్రాక్టర్ కూతురు ఐలయ్యను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయనను మంగళవారం పట్టణం లోని ఇల్లందులపాడులో ని ఆయన స్వగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు పరామర్శించడంతోపాటు వారికి అన్ని విధాల ఆదుకుంటారని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ డానియల్, ఇల్లంద మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండల రాము, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు , శివ,మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎండి యాకూబ్, జెట్టి కిషోర్, ఎస్ కే సలీం, సాతెల్ల గిరి, రత్తారపు మల్లేశ్వరి, మలి పెద్ద కమలాకర్, నేల మర్రి నాగరాజు, కొండూరు నగేష్, తుపాకుల సైదులు, కొండపల్లి సంపత్, చింతలచెరువు వేణు, చేకూరు సత్యనారాయణ, ఆవునూరు గణేష్, బొబ్బిలి సాగర్,ఎస్ కె.ఆఫ్రిత్, కూతురు అరవింద్,టి ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్యామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# ఊరిస్తూ... ఊపిరితీస్తున్న మేఘాలు..!

- వానమ్మా.. ఓసారి వచ్చి పోవమ్మా..
- భారీ వర్షాలకోసం రైతన్న నిరీక్షణ
- సాగుచేయాలా.. వద్దా.. అన్నదాత ఆవేదన
- వర్షాలు కురిస్తేనే పంటలు గట్టెక్కే పరిస్థితి

*బచ్చన్నపేట, జూలై 2 ప్రభాతవార్త :*

వానకాలం మొదట్లో వర్షాలు మురిపించి ఇప్పుడు ఏడిపిస్తున్నట్టుగా కాలం ఉంది... వానల్లేక ఎండుతున్న పంటలను చూసి దిక్కుతోచని స్థితిలో రైతున్నలున్నారు. జూన్, జూలై నెలల్లో ఆరుతడి పంటలు వేసుకున్నారు. వరివేసే వానలైతే పడనేలేదు. మొదటి నుంచీ వర్షాలు కురియడం లేదు. మేఘాలు వచ్చి మాయమవుతున్నాయి తప్పితే వర్షించడం లేదు. బచ్చన్నపేట మండలంలో సాగునీటి వనరులు పెద్దగా లేవు. ఎక్కువగా బోర్లపై సాగు చేస్తున్నారు. వర్షాలు కురిస్తేనే పంటలు గట్టెక్కే పరిస్థితి నెలకొంది.

**- వానమ్మా.. ఓసారి వచ్చి పోవమ్మా..:**

వర్షించుమా అంటూ అన్నదాతలు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. బచ్చన్నపేట మండలవ్యాప్తంగా పలుప్రాంతాల్లో మేఘాలు కనిపిస్తున్నా కొద్దిపాటి జల్లులు మాత్రమే కురుస్తున్నాయి. వారం క్రితం కొన్నిచోట్ల భారీ వర్షం కురిసినా పొలాలు పూర్తిస్థాయిలో పదును కాలేదు. కురిసినచోట అరపదును కావడం, మరికొన్ని చోట్ల అది లేకపోవడంతో రైతులు వర్షాల కోసం నిరీక్షిస్తున్నారు. పొలాలు పదును కాకుండానే దుక్కులు దున్ని సాగుకు సిద్ధం చేసుకుంటున్నారు. వర్షాలు కురిసి భూములను దున్నిన ప్రాంతాల్లో గొర్రు తోలి విత్తుకునేందుకు సిద్ధమయ్యారు. ఆయా ప్రాంతాల్లో మరోమారు భారీ వర్షం కురిస్తేనే విత్తనాలు నాటేందుకు వీలుంటుంది. కొన్నిచోట్ల గతంలో కురిసిన కొద్దిపాటి వర్షాలకు విత్తనాలు నాటగా ప్రస్తుతం వర్షాలు లేకపోవడంతో విత్తనాలు నేలలో మగ్గి మొక్క మొలవకుండా పాడవుతున్నాయి. దీంతో వర్షాలకోసం రైతులు ఎదురుచూస్తున్నారు.

**- సాగు చేయాలా.. వద్దా..దిక్కుతోచని స్థితిలో రైతన్న..:**

బచ్చన్న పేట మండలంలో ఒక గ్రామంలో వర్షంఉంటే మరో గ్రామంలో వర్షం ఉండటం లేదు. దీంతో అధిక నీరు అవసరమైన పంటలసాగుకు రైతులు అయోమయంగా దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ప్రస్తుతం వరి నారు పోసుకునే పరిస్థితి. నారు పోస్తే వర్షాలు పడి బోర్లలోకి నీరు వస్తాయో లేదోనని అయోమయంలో రైతులు ఉన్నారు. ఒకవేళ బోర్లలో నీరు రాకుంటే అధిక పెట్టుబడులు పెట్టి రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని ఆందోళన చెందుతున్నారు. దీంతో కొందరు రైతులు అధిక నీటితో అవసరమైన పంటలకు దూరమవుతున్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో ఎక్కువ ఎకరాల్లో వరిసాగుకు రైతులు సన్నద్ధమవుతున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎస్సై శభాష్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*టేకుమట్ల జూలై 02 ప్రభాత వార్త*

ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తున్న ఎస్సై సుధాకర్ శభాష్ అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్



స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సమస్యలు ఉత్పన్నం కాకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోడ్లపై విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ లు నిర్వహించాలని అన్నారు. మండలంలో సీసీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలను చైతన్య పర్చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని స్థానిక ఎస్ఐ సుధాకర్ ఆదేశించారు .ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి తి.సంపత్ రావు, చిట్యాల సీఐ డి.మల్లేష్ , టేకుమట్ల ఎస్ ఐ దాసరి సుధాకర్, ఉచ్ ఫసియుద్దిన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నతమైన విద్య

- విద్యార్థులకు కెరీర్ కౌన్సిలింగ్ ఇవ్వాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*జనగామ రూరల్, జూలై 2 ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలలోనే ఉన్నతమైన విద్య, పౌష్టికాహారం అందుతుందని, విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.బుధవారం జనగామ మండలం ఓబుల్ కేశవాపూర్‌లోని జడ్పీ హైస్కూల్‌ని కలెక్టర్ సందర్శించి 9,10 తరగతిలో విద్యార్థుల సామర్థ్యాలను, డిజిటల్ బోధన తీరును, పిల్లలకు ఏంవండి పెట్టారని మధ్యాహ్నం భోజన గురించి, అంగన్వాడీలో ఉన్న చిన్నారులను, ప్రి ప్రైమరీ క్లాసును సందర్శించి అందులోని విద్యార్థుల ప్రతిభను కలెక్టర్ స్వయంగా తెలుసుకున్నారు.ముందుగా విద్యార్థులను యూనిఫార్మ్, నోట్‌బుక్స్ అందరికి వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం టెన్త్‌క్లాస్ విద్యార్థులకు సంబంధించి డిజిటల్ బోధన తీరును పరిశీలించి దాని ఆవశ్యకతను విద్యార్థులకు తెలియచేశారు. గత సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో జిల్లాకు మూడోస్థానం లభించిందని, ఈసారి ఫలితాల్లో జిల్లాకి మొదటి స్థానం వచ్చేలా విద్యార్థులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఏదైనా కష్టమైన సబ్జెక్టులు ఉంటే ఇప్పటినుంచే వాటిమీద పట్టు సాధించేలా నిరంతరం ప్రాక్టీస్ చేయాలన్నారు. భవిష్యత్‌లో మీరు ఏంకావాలని అనుకుంటున్నారని ప్రతీవిద్యార్థిని అడిగి తెలుసుకొని, ఇప్పటినుంచే భవిష్యత్తులో ఏంకావాలో కరెక్ట్‌గా ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికనుగుణంగా నిరంతరం కష్టపడాలన్నారు. ఈరోజు ఏం భోజనం పెట్టారు, మెనూ పాటించారా లేదా అనే విద్యార్థులను, ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మెనూలో ఉన్నది కాకుండా పిల్లలకు వేరేది వండిపెడితే కఠిన చర్యలు తప్పవన్నారు.అనంతరం అంగన్వాడి పాఠశాలలోకివెళ్లి చిన్నారులు ఎంతమంది ఉన్నారు, వాళ్ళ బరువు ఎత్తు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారా లేదా అడిగారు.చివరగా ప్రీ ప్రైమరీ తరగతిలోకి వెళ్లి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిఈఓ భోజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు చివరి తేదీ 7

**కల్లూరు, జులై 02, ప్రభాతవార్త:**

తెలంగాణ ఓపెన్ స్కూల్ పదవ తరగతి ఇంటర్మీడియెట్‌లో ప్రవేశాలకు గాను విజ్ఞాన్ విద్యాలయంలో ప్రవేశాలకు జరుగుతున్నాయని, ప్రవేశాలకు వరి తేది ఏడో తేది అని మండల పరిధిలోని పలు గ్రామపంచాయితీలలో ఉన్న వారు ఈ అవకాశాలను వినియోగం చేసుకోవాలని పాఠశాల హెచ్‌ఎం



షేక్ ఇస్మాయిల్ కోరారు. ప్రత్యేకిం విద్యను మధ్యలో నిలుపుదల చేసిన వారు చదువు మీద ఆసక్తి ఉన్న పాఠశాలలకు వెళ్లలేని వారు చదువు మీద వేచి చూసే ఉద్యోగులకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాఠశాల హెచ్‌ఎం షేక్ ఇస్మాయిల్ తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ : 9985835115 ను సంప్రదించాలని కోరారు.




## 2వ రోజు సిపిఎం శిక్షణా తరగతులు

**దమ్మపేట, జ్యూలై 2 ప్రభాతవార్త:**



సిపిఎం పార్టీ మండల స్థాయి సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు రెండవ రోజు బుధవారం స్థానిక పార్టీ కార్యాలయం సుందరయ్య భవన్‌లో జరిగింది. క్లాస్ టీచర్‌గా కొక్కెరపాటి పుల్లయ్య వ్యవహరించి పార్టీ నిర్మాణం, సభ్యుల పని పద్ధతులు, తక్షణ కర్తవ్యాలను సభ్యులకు బోధించారు. కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కార్యకర్తలు వర్గ దృక్పథం కలిగి ఉండాలని, నిరంతరం అధ్యయనం ద్వారా సమాజంలో జరుగుతున్న అన్యవర్గ దోరణులు పెడ తోరణాలు తిప్పి కొట్టాలని అన్నారు. సమాజంలో వస్తున్న మార్పులను అవగాహన చేసుకుంటూనే పార్టీ పద్ధతులకు అనుగుణంగా అన్వయించుకోవాలని తెలిపారు. భారతదేశంలో జనతా ప్రజాస్వామిక విప్లవ సాధనకు కార్మిక కర్షక ఐక్యతతో వర్గ పోరాటాలు నిర్వహించాలన్నారు. పార్టీలో సభ్యులుగా కొనసాగుతూ ప్రజా సంఘాలలో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాజకీయ సైద్ధాంతిక శిక్షణ తరగతులకు ప్రిన్సిపాల్ గా సీనియర్ నాయకుడు దొడ్డ లక్ష్మీనారాయణ వ్యవహరించగా ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, పిల్లి నాయుడు, మోరంపూడి కేశవరావు, కొలికిపోగు శ్రీనివాసరావు, కొప్పుల శ్రీనివాసరావు, ఎస్ కే జాన్ పాషా, సిహెచ్ బ్రహ్మయ్య, కొండారు ఎల్లమంద, ఎంద్రాతి అప్పారావు, మొరంపుడి రామ్మోహన్‌రావు, పార్వతి, కాంతారావు, తంగెళ్ళమూడి రమేష్, మురహరి రఘు, పెనుబల్లి లక్ష్మణరావు, మళ్ళా సత్యం, ఎంద్రాతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన టన్ను పామాయిల్ గెలల ధర


**అశ్వారావుపేట రూరల్, జ్యూలై 2 ప్రభాతవార్త:**



జూన్ నెలకు గాను టన్ను పామాయిల్ గెలల ధర భారీగా తగ్గింది. తెలంగాణ రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ అధికారులు జూన్ నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.17,463లు నిర్ణయిస్తూ మంగళవారం ధరను ప్రకటించారు. గత నెలలో టన్ను ఒక్కంటికి పామాయిల్ ధర రూ.18748లు ఉండగా ప్రస్తుతం ఏకంగా రూ.1285లు తగ్గి రూ.17,463లుగా నిర్ణయించారు. దీంతో పామాయిల్ రైతులు కొంత నిరాశలో ఉన్నారు.

# ఎల్వోసీ పత్రం అందజేత

**మణుగూరు, ప్రభాతవార్త, జూలై 02 :**



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మణుగూరు మండలం తోగ్గూడెం గ్రామానికి చెందిన తెల్లం బాలకృష్ణ అత్యవసర వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్వోసీ ఆర్డర్ సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2.5 లక్షల మంజూరు పత్రాన్ని వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే పాయంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రింగ్ రోడ్‌లో నీరు నిల్వ

**- కొద్దిపాటి వర్షానికే చెరువును తలపిస్తున్న నేషనల్ హైవే రోడ్డు**

**- త్వరలోనే పరిష్కరిస్తామని ఎన్‌హెచ్ అధికారులు హామీ**





**తల్లాడ, జూలై 02, ప్రభాతవార్త:** తల్లాడ మేజర్ పంచాయితీలోని రింగ్ రోడ్ సెంటర్‌లో వర్షానికి నీరు నిల్వ ఉండటాన్ని ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు తీవ్రంగా పరిగణించి, నేషనల్ హైవే అధికారులకు ఫిర్యాదు చేశారు. మంగళవారం రాత్రి, బుధవారం కురిసిన వర్షాలకు నిత్యం రద్దీగా ఉండే రింగ్ రోడ్ సెంటర్‌లో నీరు నిల్వ ఉండటంతో పాదాచారులతో పాటు, వాహనాలపై వెళ్ళే వారు నరకయాతన పడటంతో పాటు ద్విచక్ర వాహనాలపై వెళ్ళేవారు రోడ్డు ప్రమాదాలకు గురవుతుండగా సమస్యను పరిష్కరించమని కోరడంతో నేషనల్ హైవే సైట్ ఇంజనీర్ జి. కిరణ్ సిబ్బందితో వచ్చి నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఎంపిడిఓ, కార్యదర్శితో మాట్లాడి త్వరలోనే తమ సిబ్బందిని పంపించి మరమ్మత్తులతో పాటు శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చి వెళ్ళిపోయారు. కొద్ది వర్షానికే రింగ్ రోడ్ చెరువును తలపిస్తుండగా ఈ ప్రభావం పంచాయితీపై పడటంతో అధికారులు ఇబ్బందులు పడుతుండగా నేషనల్ హైవే అధికారులు జోక్యంతో అయిన సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశిద్దాం.

# వర్షాలకు పంటల్లో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు..

**- రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి బాలాజీ**



**కొణిజర్ల జూలై 02 ప్రభాతవార్త:** అధిక వర్షాల దృష్ట్యా రైతులు తమ పంటల్లో మెలైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారానే తెగుళ్ల,ఇతర ఛీడ, పీడల రాకుండా పంటలను కాపాడుకోవచ్చునని స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి దొడ్డిగార్ల బాలాజీ అన్నారు. బుధవారం మండల పరిధిలో గుబ్బగుర్తి గ్రామంలో ప్రత్తి పంటలను పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కూరుస్తుండం ద్వారా పలు పంటల్లో తెగుళ్ల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని. ఈ నేపథ్యంలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రత్తి పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై రైతుల అవగాహన కొరకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని. అధిక వర్షాలతో ప్రత్తి పంటకు లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండటం వలన ప్రత్తికి సిలీంద్రం తెగుళ్ల ఆశించే అవకాశం వుందని, తద్వారా మొక్క మొదటిగా వడలి పోయి తరువాత చనిపోతుంది. ఇలా అధిక నీరు తేమ ఉంటే ఫ్యూ జేరియం విల్ట్, పారా విల్ట్ వస్తుంది, దీన్ని కనుగొనలి అంటే మీరు మొక్క పీకి నప్పుడు వేరు నల్లగా మారిపోఇ కుళ్ళి పోతుంది.ఇదిలా ఒక చెట్టు నుండి మరొక చెట్టుకి వ్యాపిస్తుందని, ఒకసారి వచ్చింది అంటే అది అదుపులో ఉండే అవకాశం లేదు కనుక రైతులు ముందస్తుగా సస్య రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

**- చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు..**

పంటలకు ఎక్కువ మోతాదులో యూరియా వెయ్యకూడదు, ముందుగా పంట పొలంలో మురుగు నీరు పూర్తిగా బయటికి వెళ్లేలా కాలువలు తీసి జాగ్రత్త తీసుకొని, వీలుంటే ఒకసారి నానో దీతిశి ఎకరాకు 1లీటర్ 200 లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి, వేరు తెగుళ్ల అయినా ఫ్యూజేరియా విల్ట్ ఉంటే, నివారించుటకు 3గ్రా. కాపర్‌అక్సీ క్లోరైడ్ లేదా కార్బన్డాజిం 1 గ్రా లేదా 2 గ్రా. కార్బెండజిమ్ + మ్యాంకోజేబ్ శిలీంద్రనాశక మందును లీటరు నీటికి కలిపి నేల బాగా తడిచేటట్టు వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. నేల ఆరగానే వీలైనంత త్వరగా, అంతర కృషి చేయడం ద్వారా భూమిలో తేమ ఆరాటం వలన వేరు కుళ్ళు అదుపులో ఉంటుందనితెలిపారు. వర్షం పడుతున్న సమయం లో ప్రత్తి కి ఎలాంటి ఎరువులు, కలుపు మందులు పిచికారి చేయవద్దని, రైతులు పొలానికి వెళ్ళినప్పుడు కరెంటు మోటార్లను వర్షాలు పడుతున్నప్పుడు తాకవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో పాటు రైతు సేవాకేంద్ర అధివతి కుమ్మరి నాగేశ్వరరావు, పలువురు రైతులు పాల్గొన్నారు.

# కాలేజీ మరమ్మత్తు పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

**- ఇంటర్ ప్రవేశాల పట్ల సంతృప్తి**

**- విద్యార్థుల హాస్టల్ వసతులపై ఆరా**

**- ఇంటర్ బోర్డు నిధుల మంజూరిపై పనుల ప్రతిపాదనలకు సూచనలు**





**కారేపల్లి జూలై 2 ప్రభాతవార్త :** వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్ చొరవతో మంజూరైన 30 లక్షల రూపాయలకు సంబంధించిన కాలేజీ మరమ్మత్తు పనులను బుధవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ బి శ్రీజ డి ఐ ఈ ఓ రవి బాబు పంచాయతీరాజ్ డీఇ తో సంయుక్తంగా పరిశీలించారు. మరమ్మత్తుల విషయంలో నాణ్యత ప్రమాణాలు కనుగుణంగా మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాల పట్ల ప్రిన్సిపల్ అధ్యాపక సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు. ఈ విధంగా బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ మంజూరు చేసిన 20 లక్షల 50 వేల రూపాయల పనులకు సంబంధించి చేపట్టాల్సిన ప్రతిపాదనలను టి ఎస్ సి ఐ డబ్ల్యూ సి పంచాయతీరాజ్ అధికారులను ప్రతిపాదనలు తయారు చేయవలసిందిగా సూచించారు. అనంతరం వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరించగలుగుతామన్నారు . అధ్యాపకుల బోధనా విధానంపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తులో ఉన్నత స్థానం పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి సురేందర్ ఎంపీ ఓ రవీంద్ర ప్రసాద్ కళాశాల ప్రిన్సిపాల్ నోముల విజయ కుమారి ఎంఈఓ జయరాజు అధ్యాపక సిబ్బంది శేషు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చకాయల వీరభద్రం ను పరామర్శించిన ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి



**కామేపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** కామేపల్లి సొసైటీ అధ్యక్షులు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చ కాయల వీరభద్రం మాతృమూర్తి పుచ్చకాయల అచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం ఎంపీ రామసాయం రఘురామిరెడ్డి బుధవారం వీరభద్రంను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్త చేశారు.అచ్చమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరభద్రం కు మనోధైర్యాన్ని కల్పించి ఓదార్చారు.నివాళులర్పించిన వారిలో జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,ప్రతిభ రెడ్డి, బోజడ్ల సతీష్,కమతం రామ కృష్ణ,నల్లమోతు రవి, ఏపూరి పెద్ద మల్లికార్జున రావు,ధారా సుందర్ రావు,చెరుకూరి కృష్ణ మూర్తి,స్వామి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# బదిలీపై వెళుతున్న బ్యాంక్ మేనేజర్‌కు పెన్షనర్ల సత్కారం

**వైరా,జూలై02,ప్రభాతవార్త:**



వైరా ఎస్‌బిఐ వైరా శాఖ మేనేజర్ వెంకటరెడ్డి బదిలీపై పాల్వంచ వెళుతున్న సందర్భంగా పెన్షనర్లు మేనేజర్‌ను సత్కరించి శాలువా కప్పి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో పైడిపల్లి సత్యనారాయణ, మండల బాధ్యులు, సిహెచ్ఎస్‌వి.ప్రసాద్, జి.సుబ్బయ్య, చల్లా కృష్ణారావు, షేక్ వలీజాన్, సామినేని వెంకటేశ్వరరావు, మిట్టపల్లి పుల్లారావు, ఎస్.పిచ్చిరెడ్డి, జివి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో కొనసాగుతున్న 100 రోజుల ప్రణాళిక పనులు

**వైరా,జూలై02,ప్రభాతవార్త:**




వైరా మున్సిపాలిటీలో 100 రోజుల ప్రణాళిక పనుల్లో భాగంగా డ్రైనేజీల్లో పూడిక తొలగింపు, డ్రైనేజీలు ప్రక్కన ఉన్న పిచ్చి మొక్కలు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టారు. బుధవారం వైరా మున్సిపాలిటీలోని 5,11 వార్డుల్లో సోమవరంలో ఈ పనులు కొనసాగాయి. వన మహోత్స వంలో భాగంగా నర్సరీలను పరిశీలించి నర్సరీల వదనద ఉన్న మొక్కల పెంపకంపై ప్రత్యేక పనులను చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందికి సూచనలు చేస్తున్నారు.

# కామేపల్లిలో అధిక విద్యుత్ ఓల్టేజితో కాలిపోయిన ఫ్యాన్లు, ఫ్రిజ్ లు, మోటార్లు

**- భారీ నష్టం వాటిల్లడంతో లబోదిబోమంటున్న బాధితులు**

**కామేపల్లి, జూలై 2 ప్రభాతవార్త:** విద్యుత్ అధిక ఓల్టేజితో ఫ్యాన్లు, ఫ్రిజ్ లు,మోటార్లు,కూలర్లు,టీవీలు కాలిపోయి భారీ నష్టం వాటిల్లిన సంఘటన మండల కేంద్రమైన కామేపల్లి లో మంగళవారం రాత్రి చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరములు బాధితుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.స్థానిక పంచాయతీ కార్యాలయం బజార్ మొదలుకొని వైయస్సార్ విగ్రహ సెంటర్ ప్రాంతం వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న గృహాల్లోని ఆయా ఎలక్ట్రానిక్ వస్తువులు కాలిపోవడం జరిగింది.దీంతో లక్షలాది రూపాయల నష్టం వాటిల్లడంతో బాధితులు లబోదిబోమని మొత్తుకుంటున్నారు.ట్రాన్స్ఫార్మర్ నిర్వాణ లోపం వల్లనే అధిక విద్యుత్ ఓల్టేజ్ తో ఆయా వస్తువులు కాలిపోయి నష్టం వాటిల్లినట్లు వారు పేర్కొంటున్నారు.నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను వారు కోరుతున్నారు.

# పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జన్మదిన వేడుకలు



**కల్లూరు, జులై 02, ప్రభాతవార్త**

పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత పోట్రు కిరణ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగాకల్లూరు మున్సిపాలిటి పరిధిలోని కప్పలబంధం రోడ్డులో గల యూపిఎస్ గవర్నమెంట్ స్కూల్ నందు విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయడానికి పలకలు, బుక్స్, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోట్రు కిరణ్, కాటేపల్లి రజనీకాంత్, కొత్తపల్లి వెంకటి, ఖమ్మంపాటి రమేష్, బసవయ్య, కొరకొప్పు ప్రసాద్, మేకల హనుమంతరావు, బండారుపల్లి నాగేశ్వరరావు, బాలకృష్ణ, మోదుగు రమేష్, షేక్ నయీం, నరేష్, ఏనుగుల అంజి, ట్రస్ట్ సభ్యులు, ప్రవీణ్, అభిమానులు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్ కోట్స్ పంపిణి...

పోట్రు కిరణ్ జన్మదినం సందర్భంగా కల్లూరు మున్సిపాలిటి పరిధిలో 108, 102 విద్యుత్ శాఖ ఉద్యోగస్తులకు రెయిన్ కోట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పోట్రు కిరణ్, కాటేపల్లి రజనీకాంత్, ఏనుగుల అంజి, అభిమానులు పాల్గొన్నారు.



# మానుకోట సభలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి హోదాలో గళం విప్పిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి జూలై 2 ప్రభాతవార్త :**

జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభ ఈనెల 4న ఎల్బీనగర్లో నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు పెద్ద ఎత్తున జనాభా హాజరై సభను జయప్రదం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ పిలుపునిచ్చారు. మహబూబాద్ జిల్లా ఇన్చార్జిగా తొలిసారిగా రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ హోదాలో, మహబూబాబాద్, డోర్నకల్, నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తలు సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ మట్ట రాగమయి దయానంద గళం విప్పుతూ మానుకోట సభలో కాంగ్రెస్ ముఖ్య నాయకులకు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని, దీనికి ఉదాహరణ తమకుటుంబమేనని తన భర్త డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ కౌన్సిల్ గా ఎన్నికై ప్రజల్లో ఉండి పనిచేశారని, అప్పటినుంచి తాము కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేయబట్టే నన్ను ఎమ్మెల్యేగా ప్రజలు ఎన్నుకొని మాకు గుర్తింపు తీసుకొచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రెండేళ్ల ఇందిరమ్మ పారదర్శక పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఆమె గుర్తు చేశారు. గత పదిఏళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసింది శూన్యం అని ఆ పార్టీ తీరుపై చేసిన విమర్శలకు సభలో కార్యకర్తలు ఉత్సాహభరితంగా చప్పట్లతో స్పందించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుంది



పదవులు కూడా అలాంటి వారికే దక్కుతాయని ఎమ్మెల్యే వివరించారు. ఈ సభలోడోర్నకల్ ఎమ్మెల్యే ఉప సభాపతి రామచంద్రనాయక్, రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య, తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బేబీ స్వర్ణకుమారి,తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.



# ఈ నెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి...

## - ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ

**సత్తుపల్లి జూలై 2 ప్రభాతవార్త :**

కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈనెల తొమ్మిదో తారీఖున 9 కేంద్ర కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఖమ్మం జిల్లా ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ సార్వత్రిక సమ్మెలో ఆశ వర్కర్లు కూడా హాజరు అవ్వాలని సత్తుపల్లి మండలం గంగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అవినాష్ కి బుధవారం సమ్మె నోటీస్ అందించడం జరిగిందని రామకృష్ణ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్కీమ్ వర్కర్లకు కార్మికులుగా గుర్తించి కనీస వేస్తున్న 26,000 ఇవ్వాల నీ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలను ప్రభుత్వ



ఉద్యోగులుగా గుర్తించాలని ఈఎస్ఐ. పిఎఫ్. సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని రామకృష్ణడిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికులపై పని భారం పెరిగిందని అలాగే ప్రభుత్వ రంగ సంస్థలను ఒకొకటిగా ప్రైవేట్ గుత్తాధిపతులకు అమ్మేస్తున్నారని ఈ సందర్భంగా రామకృష్ణ అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు కే శ్రీనివాసరావు సిపిఐ మండల కార్యదర్శి తడికమళ్ళ ఏబు. ఆశా కార్యకర్తలు. శారద . జమ్మయమ్మ. జయమ్మ. రాజేశ్వరి. చంద్రకళ. జ్యోతి. రాధా తదితరులు పాల్గొన్నారు.

# మోడీ విధానాలకు వ్యతిరేకంగా జులై 9న భారత్ బంద్ విజయవంతం చేయాలి

## - వ్యవసాయ కార్మిక సంఘంరాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీనివాస్

**పెనుబల్లి, జులై 02, ప్రభాతవార్త:**

కేంద్రంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా జులై 9న దేశవ్యాప్తంగా జరిగే భారత బంద్ను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో గాయం తిరుపతిరావు అధ్యక్షతన జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ఆర్థిక విధానాల వల్ల 60 వేల మంది వ్యవసాయ కార్మికులు, పేదలు, కౌలు




రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారికి రక్షణ లేకుండా పోయిందని జాజిరి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చిమట విశ్వనాథం, మండల కమిటీ సభ్యులు కుంజా రాములు, గుడిమెట్ల బాబు, వడ్డెగ బజారు, చిలకా రమణమ్మ, రేగుల వెంకటేశ్వర్లు, సరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

# సత్తుపల్లి సిఐగా శ్రీహరి...

**సత్తుపల్లి జూలై 2 ప్రభాతవార్త :**



సత్తుపల్లి సిఐ గావిధులు నిర్వహిస్తున్న తెల్లబోయిన కిరణ్ ను హైదరాబాద్ మల్టీ జోన్1 ఐజి,ఎస్ చంద్రశేఖర్ రెడ్డి బుధవారం బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏడాదిన్నర పాటు సత్తుపల్లి సిఐగా విధులు నిర్వహించిన కిరణ్ పై ఇటీవలగంజాయి కేసు విషయంపై ఆరోపణలు వెళ్ళటంతో పాటు సీఐ కిరణకు ఈ బదిలీ వేటు జరిగిందనిపట్టణంలో పుకార్లు షికార్లు చేస్తున్నాయి. సత్తుపల్లి సిఐ గా ఖమ్మం మహిళా పోలీస్ స్టేషన్ లో సిఐగా విధులు నిర్వహిస్తున్న తుమ్మలపల్లి శ్రీహరిని బదిలీ చేస్తూ ఐజి చంద్రశేఖర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడపని చేసి బదిలీ అయిన సీఐ కిరణ్ కు ఎక్కడ పోస్టింగ్ ఇవ్వకుండా ఐజి కి రిపోర్ట్ చేయమని ఆదేశాలు ఇచ్చారు.

# వీడిన ఉత్కంఠ.. వెలువడిన తుది జాబితా..

## - కల్లూరు మున్సిపాలిటి 20 వార్డులు ప్రక్రియ పూర్తి..

**కల్లూరు, జులై 02, ప్రభాతవార్త:**



కల్లూరు నూతన మున్సిపాలిటి 20 వార్డులుగా విభజించి ఆమోదం జరిగినట్టు మున్సిపాలిటి ఇంఛార్జి కమీషనర్ అరిగల సంపత్ కుమార్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో ఇదే విధంగా మున్సిపాలిటి ఎన్నికలు జరుగుతాయని పేర్కొన్నారు. కల్లూరు పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం ఆయన ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒక్కో వార్డులో 954 ఓటర్ల నుంచి లోపు ఉన్నారని, సరిహద్దులు కూడా నిర్ణయించడం జరిగిందని అన్నారు. మున్సిపాలిటి మ్యాప్ కూడా తయారు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మున్సిపాలిటి పరిధిలో పారిశుధ్య కార్మికులు, ఓపెన్ ప్లాట్స్ వారికి నోటీసులు జారీచేసి ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపాలిటి మేనేజర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగ ఉండాలి

## - తహసిల్దార్ నారాయణమూర్తి

**పెనుబల్లి, జులై 02, ప్రభాతవార్త:**



గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాహసీల్దార్ నారాయణమూర్తి కోరారు.గత రెండు రోజులుగా వర్షపాతం37.2 మిల్లీమీటర్ల వర్షపాతం గా నమోదు అయిందని వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంతో ఉండాలన్నారు. తడిసిన విద్యుత్ స్తంభాలు రైతుల కరెంటు మోటార్ల వద్దకు వెళ్లే సమయంలో తగు జాగ్రత్తగా వ్యవహరించాలని, వాగులు, వంకలు, చెరువుల, శిథిలావస్థలో ఉన్న గృహాల వద్దకు వెళ్లకుండా ఉండాలన్నారు. వర్షాల కారణంగా మంచినీరు కలుషితమయ్యే అవకాశం ఉందని శుభ్రపరచిన నీరు తాగి ,సీజన్ వ్యాధులకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లంకాసాగర్ ప్రాజెక్టు లోకి 240 క్యూసెక్ ల నీరు వాగులు వంకల ద్వారా వర్షపు నీరు చేరుతుందని ఇరిగేషన్ ఏఈ కిరణ్ తెలిపారు.

# జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఉద్ధరించింది, ఉరగబెట్టింది ఏమీ లేదు

## - బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ధ్వజం



**నేలకొండపల్లి, జూలై 2 ప్రభాతవార్త:**

జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఉద్ధరించింది ఏమీ లేదని, ఒరగబెట్టింది కూడా ఏమీ లేదని బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తీవ్రంగా ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత జిల్లాలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని ఆయన విమర్శించారు. జిల్లాలో రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో మంత్రులు విఫలమయ్యారని ఆయన అన్నారు. బుధవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక విలేకరులతో తాతా మధుసూదన్ మాట్లాడుతూ అమలు చేయలేని హామీలను ప్రజలకు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్కటి నెరవేర్చలేదని ప్రజలకు అర్థమవుతుందని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని ఆయన విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక అబద్దాలు చెబుతూ పూట గడుపుకుంటున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జిల్లాలో భక్త రామదాసు ప్రాజెక్టు పూర్తి చేసిన ఘనత గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం దేనని ఆయన చెప్పారు. పాలేరు పాతకాలువ ను ఆధునీకరణ చేసింది బి.ఆర్.ఎస్ ప్రభుత్వమేనని ఆయన చెప్పారు. భక్త రామదాసు ప్రాజెక్టు కాలువల్లో పిచ్చి చెట్లు పెరిగినా పట్టించుకునే నాథుడు లేకుండా పోయాడని ఆయన అన్నారు. 67 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు కాల్వ పనులు నేటి వరకు జిల్లా మంత్రులు పూర్తి చేయలేకపోయారని ఆయన విమర్శించారు. జిల్లాలోని రైతాంగం పట్ల జిల్లా మంత్రులకు బాధ్యత కొరవడిందని ఆయన విమర్శించారు. జిల్లాలోని నీటి ప్రాజెక్టుల పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఇచ్చారని ఆయన ఆరోపించారు. రైతులకు విత్తనాలను అందించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. గ్రామాల్లో పారిశుద్ధం లోపించిందని నిధులు లేక గ్రామపంచాయతీల్లో పనులు స్తంభించాయని ఆయన చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కెసిఆర్ ని అప్రతిష్ట పాలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందరి ఫోన్ లను టాపింగ్ చేస్తుందని ఆయన ఆరోపించారు. పర్సెంటేజీల కోసం, కమిషన్ కోసం మంత్రులు గొడవలు పడుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీత్కరిస్తున్నారని, అనుభవం లేని, అవగాహన లేని వ్యక్తి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉండటం దురదృష్టకరమన్నారు. బి.ఆర్. ఎస్ అధినేత కెసిఆర్ వల్లనే రాష్ట్రం బాగుపడుతుందని, ఆదిశగా ప్రజలు ఆలోచిస్తున్నారని ఆయన అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ శ్రేణులు ఐక్యంగా కలిసి పనిచేసి అత్యధిక స్థానాలు గెలిపించాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నేలకొండపల్లి మండల బి ఆర్.ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి నాచేపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, మండల బి.ఆర్.ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, నంబూరు సత్యనారాయణ, అనగాని నరసింహారావు, ఎండి వాజిద్ , కమదన ప్రవీణ్ , కుండా శ్రీనివాసరావు, లింగం ఎలమంద ,దాసరి ఉదయ్ , సోషల్ మీడియా అధ్యక్షుడు మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**నేలకొండపల్లి, జూలై 2 ప్రభాతవార్త :**

ఇటీవల అప్పలనర్సింహాపురం గ్రామంలో మృతి చెందిన నల్లబోతు నరసింహారావు మృతిని పురస్కరించుకొని బుధవారం బిఆర్.ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపారు. అంతకు ముందు మృతుడు నల్లబోతు నరసింహారావు చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, మండల బి. ఆర్.ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, అనగాని నరసింహారావు, ఎండి వాజిద్, కమదన ప్రవీణ్, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, బానోతు శంకర్, లింగం ఎలమంద, దాసరి ఉదయ్, వెంకటనరసయ్య, ప్రసాద్, విజయ్, అప్పారావు, కృష్ణ, పిచ్చయ్య, గోపి, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# యూటీ నిర్మాణ పనులు నిర్లక్ష్యం చేయొద్దు

## - త్వరితగతిన పూర్తి చేసి రైతులకు నీరు ఇవ్వాలి

## - తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి గోవిందరావు



**కూసుమంచి, జూలై 2 (ప్రభాతవార్త) :**

పాలేరు సాగర్ ఎడమ కాలువ అండర్ టెన్నల్ (యూటీ) నిర్మాణ పనులు నిర్లక్ష్యం చేస్తే సహించేదే లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండపర్తి గోవిందరావు, జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి బృందం బుధవారం పాలేరు వద్ద ఎడమ కాలువ అండర్ టెన్నల్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత సంవత్సరంలో వరదలకు నాగార్జున్ సాగర్ ఎడమ కాలువ అండర్ టెన్నల్ (యూటీ)కొట్టుకొని పోయి ఆయకట్టు రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు అన్నారు. అట్టి యూటీ, కాలువ పునర్నిర్మాణ పనులకు ప్రభుత్వం మంజూరు ఇచ్చి పనులను వేగవంతం చేయించకపోవడం వలన ఆయకట్టు రైతులకు మరోసారి సాగర్ జలాలు అందించే అవకాశం లేక ఆయకట్టు రైతులు తీవ్ర నష్టపోయే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు. తక్షణమే అండర్ టెన్నల్ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వ పెద్దలు ప్రత్యేక చొరవ తీసుకుని నిర్మాణ పనులు పూర్తి చేయించి ఆయకట్టు రైతాంగానికి సాగర్ జలాలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు ఏపూరి రవీంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపూడి రవి, ఉపాధ్యక్షులు బానోత్ రామకోటి, కార్యదర్శులు మేడకంటి వెంకటరెడ్డి, భాగం ప్రసాద్, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, ఏలూరి భాస్కరరావు, మామిడి సుదర్శన్ రెడ్డి, పావులూరి మల్లికార్జునరావు, ఎస్నం భాస్కర్, పసంగుల చందర్ రావు, యడ్లపల్లి శంకరరావు, తదితరులు పాల్గొన్నారు.

# వరినేరుగా విత్తుకోవడమే మేలు..

## - ఏవో రాముడుగు వాణి



**కూసుమంచి, జూలై 2 (ప్రభాతవార్త) :**

ప్రస్తుత కాలంలో వరి నేరుగా విత్తుకోవడమే మేలని మండల వ్యవసాయ అధికారిణి రాముడుగు వాణి అన్నారు. బుధవారం కూసుమంచి మండలం నాయకన్ గూడెం గ్రామంలో మేకల వీరభద్రం అనే రైతు వ్యవసాయ పొలంలో వరిని నేరుగా విత్తే విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి నేరుగా విత్తడం వల్ల ఆర్థిక భారం తగ్గుతుందని తెలిపారు. ఈ వానాకాలంలో ఇంకా నార్లు పోసుకోని రైతులు ఎవరైనా ఉంటే నేరుగా విత్తే పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టిడ్రిల్లు పద్ధతులను అవలంభించడం శ్రేయస్కరమని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు నగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని, సుమారు ఎకరానికి రూపాయలు 7వేల నుండి 8వేల వరకు ఆదా చేయవచ్చని, అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని, కూలీల కొరత సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య, రైతులు పాల్గొన్నారు.




# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఓ వరం

## - నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడవల్లి నాగరాజు వెల్లడి

**నేలకొండపల్లి, జూలై 2 ప్రభాతవార్త :**



సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం లాంటిదని నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు యడవల్లి నాగరాజు వెల్లడించారు. అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన రూ.25వేలు చెక్కును బుధవారం పైనంపల్లి గ్రామం కు చెందిన లబ్ధిదారులు పేరం నరసమ్మకు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు మారగాని అంజయ్య, యడవల్లి సైదులు, మారగాని గోవర్ధన్, పేరం నాగరాజు, సురేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# 9న జరిగే జాతీయ సమ్మెను జయప్రదం చేయండి

## - సిపియం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్

**నేలకొండపల్లి, జూలై 2 ప్రభాతవార్త :**



ఈ నెల 9వ తేదీన జరుప తలపెట్టిన జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు మండల సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆ పార్టీ నాయకులు రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో బండి రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్నాయని, తొమ్మిది జాతీయ కార్మిక సంఘాలు, అయిదు వందల రైతు సంఘాలు, వ్యవసాయ కూలీ సంఘాలు ఈ నెల 9వ తేదీన సమ్మె చేస్తున్నందున గ్రామ స్థాయిలో విద్యా సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులను బందు చేయాలని ఆయన చెప్పారు. కార్మికుల 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ నిధులు రూ.250 వేల కోట్లు కేటాయించాలని, పంటలకు గిట్టుబాటు ధర చట్టం అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రధానమైన ఈ డిమాండ్ లను సాధించేందుకు గాను సిపిఎం పార్టీ కార్యకర్తలు, ప్రజా సంఘాల బాధ్యులు సమ్మె లో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపియం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపియం మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ప్రతాపనేని వెంకటేశ్వరరావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పెద్దిరాజు నరసయ్య, బొడ్డు మధు, శీలం అప్పారావు, బలుసు ప్రమీల, దుగ్గి నరసింహారావు, ఎడ్ల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నాయకునికి క్రమశిక్షణ ముఖ్యం

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### ఖర్గే పర్యటన విజయవంతం పై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం

ఖమ్మం, ప్రభాతవార్త



రాజకీయాల్లో ఉండాలనుకున్న ప్రతి నాయకునికి, ప్రతి కార్యకర్త కు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన పట్టణ,మండల,గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన విజయవంతం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చార్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ..... ఏ స్థాయి నాయకుడైన ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ రానున్నారని తెలియజేశారు. ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి అధ్యక్షులు వరకూ ఒకరికి ఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై భీమ్, జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే పార్టీలో కొత్తగా కార్యవర్గ కమిటీలను కూడా నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని , కోరారు .అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ లపై బీఆర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరో మారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి, టీపీసీసీ మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ లు ప్రసంగించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి. క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి. ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి, నగర ఓబీసీ, ఐ యన్ టి యు సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, షేక్ అబ్బాస్, జిల్లా లోని అన్ని మండలాల నుండి విచ్చేసిన బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో అరాచక పాలన

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం

**నేలకొండపల్లి, జూలై 2 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా ధ్వజమెత్తారు. ఇటీవల అప్పలనర్సింహాపురం గ్రామంలో మృతి చెందిన నల్లబోతు నరసింహారావు మృతిని పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గ్రామంలోని మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, సంతాపం తెలిపారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని ఆమె చెప్పారు. అంతకు ముందు మృతుడు నల్లబోతు నరసింహారావు చిత్రపటం కు ఆమె పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం లోని ప్రతి గ్రామంలో ప్రజలు కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 90 మందికి పైగా విద్యార్థులు చనిపోయారని ఆమె చెప్పారు. కేసీఆర్ పెట్టిన గురుకులాలను చూసుకోలేని నిస్సహాయ స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలకు, చిన్నారులకు రక్షణ లేదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మున్నేరుకు పెరుగుతున్న నీటి ప్రవాహం

### ఖమ్మంలో ట్రాఫిక్ మళ్లింపు

ఖమ్మం జూలై 2, ప్రభాతవార్త



ఖమ్మం నగరంలోని కాల్వొడ్డు నుండి నాయుడుపేట మున్నేరు వంతెన వద్ద గల చప్టాపై వరద నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో వాహనాల రాకపోకలకు నిలిపివేశారు. కాల్వ ఒడ్డు వద్ద తీగల వంతెన నిర్మిస్తున్న తరుణంలో పాత బ్రిడ్జి పై నుండి వాహనాల రాకపోకలను గత ఏడాది నుంచి నిలిపివేశారు. బ్రిడ్జి కింద ఉన్న చాప్ట పై నుండి వాహనాల రాకపోకలను కొనసాగిస్తున్నారు. వర్షాకాల సీజన్ ప్రారంభం కవడంతో వరద ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో చాప్టర్ పై నుండి వరద నీరు ప్రవహించి వాహనదారులకు ఇబ్బందులు కలిగించడంతోపాటు ప్రమాదం పొంచి ఉండడంతో పోలీసులు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. తీగల వంతెన నిర్మాణం త్వరగా వచ్చిన నీటి ప్రవాహం వచ్చే ప్రాంతంలో పూర్తి చేయాల్సి ఉండగా, నిరక్ష్యంగా వర్షాకాలం వచ్చేవరకు వేచి ఉండి బ్రిడ్జి పై రాకపోకలు జరగకుండా నిలిపివేయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దీనికి తోడు కాంక్రీట్ వాల్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో భూ నిర్వాసితులు హైకోర్టును ఆశ్రయించారు ఆయా పనులు తాత్కాలికంగా నిలిచిపోవడంతో పాటు చుట్టుపక్కల రాకపోకలు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొత్తంగా వర్షాకాల సీజన్ వచ్చే నాటికి అధికార యంత్రం ఇటు బ్రిడ్జి నిర్మాణాలు గానీ అటు కాంక్రీట్ వాల్ నిర్మాణాలు పనులు గాని పూర్తి చేయలేకపోవడం వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలైన ప్రకాష్ నగర్, కరుణగిరి వంతెన మీదుగా ప్రయాణం కొనసాగించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బెల్లం సత్యనారాయణ తెలిపారు. కాల్వొడ్డు మున్నేరు చప్టాపైవరద నీరు తగ్గిన వెంటనే తిరిగి ట్రాఫిక్ పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. అప్పటి వరకు ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు, అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...

**కొత్తగూడెం, జూలై 2 - ప్రభాతవార్త:**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంది. రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా అధికారులు మరియు సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన సూచించారు. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్ లో లేదా ఆర్డీవో కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు, అన్ని మండల అధికారులు అప్రమత్తంగా ఉండి, వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో సంబంధిత రెవెన్యూ, పోలీసు, రోడ్లు, మున్సిపల్ మరియు పంచాయతీ శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ప్రస్తుతం పడుతున్న వర్షాల సందర్భంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండటాన్ని అలవాటుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమయంలో వర్షాలకు తీసుకునే ముందు జాగ్రత్తలు, అప్రమత్త చర్యలు రాబోయే గోదావరి వరదల సమయంలో కూడా ఉపయోగపడతాయని, ఎప్పుడైనా వచ్చే వరదలకు సకాలంలో స్పందించడానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే విధంగా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడానికి అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

- హెల్ప్ డెస్క్ నంబర్లు

1. కొత్తగూడెం ఐడీవోసీ కార్యాలయం 08744-241950
2. భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీస్ 08743-232444
3. భద్రాచలం సబ్ కలెక్టర్ ఆఫీస్ వాట్సాప్ నంబర్ 9347910737
4. ఐడీవోసీ కార్యాలయం వాట్సాప్ నంబర్ 9392919747